# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక

సంపుటి: 11 | సంచిక: 281 | గురువారం | 01-05-2025 | పేజీలు: 08 | వెల రూ. 3 | www.epaperjournalistdiary.com


## పంజాబ్ ఆరో విజయం..


8లో..



## కులగణనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్


- వచ్చే జనాభా లెక్కల్లోనే క్యాస్ట్ సెన్సస్
- సంచలన నిర్ణయం తీసుకున్న మోడీ సర్కార్
- కాంగ్రెస్‌పై కేంద్రం వ్యూహాత్మక ఎత్తుగడ



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 30):** ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్.. కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. త్వరలోనే దేశ జనాభా లెక్కలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. జనాభా లెక్కలతోపాటే కులగణన కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. 2010లో నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కుల గణన అంశాన్ని పరిశీలించాలని చెప్పారని

మిగతా 2వ పేజీలో..

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి



- గోడకూలి ఎనిమిది మంది భక్తులు మృతి...


**జర్నలిస్ట్ డైరీ ఆంధ్రప్రదేశ్ (ఏప్రిల్ 30)** విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఐదుగురు పురుషులు ఉన్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.

మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు...

మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు

మిగతా 2వ పేజీలో..

## ఆపరేషన్ కర్రెగుట్ట: పట్టు సాధించిన కేంద్రబలగాలు



**జర్నలిస్ట్ డైరీ, కొత్తగూడెం(ఏప్రిల్ 30):** కేంద్ర ప్రభుత్వం గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల జాడలేకుండా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్రెగుట్టలపై గత కొద్దిరోజులుగా కేంద్ర బలగాలు మావోల కోసం జల్లెడ పడుతున్నాయి. వరుస ఎన్కౌంటర్లు చేస్తూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వారు ఉంటున్న స్థావరాన్ని సైతం సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకోగా తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్రెగుట్టలపై భద్రతా బలగాలు పూర్తిగా పట్టు సాధించాయి. 9 రోజుల పాటూ జరిగిన ఆపరేషన్‌లో బలగాలు విజయం సాధించాయి. నేరుగా కర్రెగుట్ట ప్రాంతానికి ఐబీ

మిగతా 2వ పేజీలో..





## ముమ్మాటికీ కాంగ్రెస్సే విలన్

- కేసీఆర్‌పై రేవంత్ చిల్లర మాటలు
- కుక్కతోక వంకరని మరోసారి రుజువు
- సీఎంపై తీవ్రస్థాయిలో హరీశ్ ధ్వజం

2

## టెన్త్‌లో 92.78% మంది పాస్




- రిజల్ట్స్ రిలీజ్ చేసిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థుల ఉత్తీర్ణత
- బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత
- 99.29 శాతంతో ప్రథమ స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా
- 73.97 శాతంతో చివరి స్థానంలో వికారాబాద్ జిల్లా

2

## గాంధీ కుటుంబానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ బద్ధశత్రువులు



- కాళేశ్వరంలో షార్ట్ కట్ ఇంజనీర్లు నువ్వు.. మీ మామే కదా..?
- దొంగలు మీరే.. పోలీసులు మీరేనా..?
- బీజేపీతో చాటుమాటుగా సంసారం చేసింది కేసీఆర్ కుటుంబమే?
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిప్పులు

2



## 16 నెలలుగా జీతం తీసుకుంటూ ఫామ్ హౌజ్‌లోనే

- అసెంబ్లీకి రాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు?
- ఎల్కతుర్తి సభకు అన్ని విధాల సహకరించాం
- బీఆర్ఎస్ అధినేతపై సీఎం రేవంత్ సీరియస్

6

## సింగిల్ బెంచ్‌లో తేల్చుకోండి



- టీజీపీఎస్సీకి తేల్చి చెప్పిన హైకోర్టు
- మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరణ

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 30):** గ్రూప్1 నియామకాల విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టు బిగ్‌షాకిచ్చింది. గ్రూప్ 1 పరీక్ష పై అప్పీల్ చేసిన పిటిషన్‌పై బుధవారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీజీపీఎస్సీ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఆ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను రద్దు చేయాలని టీజీపీఎస్సీ తరఫున

మిగతా 2వ పేజీలో..



# సింగిల్ బెంచ్‌లో తేల్చుకోండి

**మొదటిపేజీ తరువాయి**

న్యాయవాది కోర్టును కోరగా దీనికి సీజే ధర్మాసనం నిరాకరించింది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం నియామకాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ధ్రువపత్రాల పరిశీలన మాత్రం చేసుకోవచ్చని అవకాశం కల్పించారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పిటిషన్ దాఖలు చేయగా దీనిపై ఇవాళ సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్‌లో విచారణ ఉన్న నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అలాగే మధ్యంతర ఉత్తర్వులను పునఃసమీక్షించాలని సింగిల్ బెంచ్ జడ్జిని ఆదేశించింది. సింగిల్ బెంచ్ మళ్ళీ విచారణ జరపాలని డివిజన్ బెంచ్ ఆదేశాలిచ్చింది. వేసవి సెలవులకు ముందే గ్రూప్ 1 వివాదంపై తుది ఆదేశాలు ఇవ్వాలని సింగిల్ బెంచ్‌కు హైకోర్టు డివిజన్ బెంచ్ సూచించింది.



# సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి

**మొదటిపేజీ తరువాయి**

అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందినవారు.

**మృతుల వివరాలు..**

పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా
ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం
కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా
గుజ్జరి మహాలక్ష్మి (65), హెచీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం
పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం
పిళ్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం
పిళ్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం

**భారీగా తరలివచ్చిన భక్తులు**

వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు...






# పది ఫలితాల్లో సత్తా చాటిన నారాయణ స్కూల్ విద్యార్థులు

**జర్నలిస్ట్ డైరీ, ఎల్బీనగర్ (ఏప్రిల్ 30) :**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో నారాయణ స్కూల్ ఎల్బీనగర్ శాఖ విద్యార్థులు సత్తాచాటారు. శివగంగ కాలనీ నారాయణ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత పొంది 590 మార్కులతో విజయభేరి మోగించారు. ఈ మేరకు విద్యార్థులను ప్రిన్సిపల్ హరిప్రసాద్, ఏజీఎం హేమంబార్, ఆర్ఐ రవి ప్రసాద్, ఏవో రాధా, అకాడమిక్ డీన్ నరేష్, పదవ తరగతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# గాంధీ కుటుంబానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ బద్ధశత్రువులు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 30):**



స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఆర్ ఎస్ ఎస్ బీజేపీ పుట్టిన తర్వాత బీజేపీ..ఆనాటి నుండి.. ఈనాటి వరకు రాహుల్ గాంధీ కుటుంబానికి బద్ధశత్రువులే నని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.గాంధీ భావన లో రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్ తో కలిసి మెడియా సమావేశ లో మాట్లాడారు.. ఈ మాత్రం పరిజ్ఞానం కూడా లేదా హరీష్ నీకు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఆర్ ఎస్ ఎస్ బీజేపీ పుట్టిన తర్వాత బీజేపీ..ఆనాటి నుండి.. ఈనాటి వరకు రాహుల్ గాంధీ కుటుంబానికి బద్ధశత్రువులే రేవంత్..మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి లు సొంత కవిత్వం చెప్పడం లేదు ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ నే చెప్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో షార్ట్ కట్ ఇంజనీర్ లు నువ్వు.. మీ మామే కదా..?దొంగలు మీరే..పోలీసులు మీరే నా..? బీజేపీ తో రాజకీయంగా చాటు మాటు గా సంసారం చేసింది కేసీఆర్ కుటుంబమే కదా..? ఆన్ అన్నారు.అందుకే గజ్వేల్ సభలో మోడీ ప్రేమ ఉంటే చాలు అన్నది కేసీఆరే కదా..?కేసీఆర్.., హరీష్ రావు లు.. ఇద్దరూ తోపులే కదా.. మెదక్ పార్లమెంట్ లో బీజేపీ ఎలా గెలిచిందితెలంగాణా ఇచ్చే సమయంలో స్పీకర్ గా ఉన్న మీరా కుమార్ కి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేయకుండా... బీజేపీ కి ఓటేసిన మీరా విలువల గురించి మాట్లాడేదిరాహుల్ గాంధీ నే కాదు.. కరెన్సీ మీద గాంధీ బొమ్మ ఎప్పుడు తీయాలా..? అని కుట్ర జరుగుతుందితుమ్మిడి హెట్టీ నుండి గ్రావిటీతో నీళ్లు వచ్చేది వదిలేసి.. లిఫ్ట్ లను పెట్టింది మీరు మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లపై బురద జల్లే ప్రయత్నం చేస్తారా..?తెలంగాణ లో బి ఆర్ ఎస్ అధికారంలోకి రాకున్నా ఫరవాలేదు.. కానీ కాంగ్రెస్ రావద్దని..బీజేపీ నీ ఎత్తేపనిలో ఉన్నారు కేసీఆర్రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ హనుమంతరావు సూచనలు తుంగలో తొక్కింది కేసీఆర్ కాదా..? నకిలీ ప్లానింగ్.. తో తెలంగాణ ప్రజల సొమ్ము వృదా చేసింది మీరే కదా..?మీ తప్పులు ప్రశ్నిస్తే.. సీఎం రేవంత్..ఉత్తం పై నిందలా..?పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ నేతలు అంతా బిజెపికి మద్దతిచ్చారుపోలింగ్ బూతులో టిఆర్ఎస్ ఏజెంట్లు కూడా లేనిది నిజమే కదా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 2025, ఫిబ్రవరి 10న తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇసుక విషయంలో చోటు చేసుకుంటున్న అక్రమాలను నిరోధించడానికి అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని సీఎం గారు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 2025, ఫిబ్రవరి నుంచి అత్యాధునిక సాంకేతికతను నియోగిస్తున్నాం. ఈ క్రమంలో ఇసుక రీచుల నుంచి స్టాక్‌యార్డుకు చేరుకునే వాహనాలకు GPS పరికరాలు, ఇసుక రీచుల వద్ద CC కెమెరాలను (HD 360□) అమర్చడం జరిగిందన్నారు.

ఇసుక అక్రమ రవాణా, అక్రమ ఇసుక తవ్వకాలతోపాటు వేబిల్స్ లేని వాహనాలను నియంత్రించే ఉద్దేశంతో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ సాండ్ బజార్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మార్చి 17న అబ్దుల్లాపుర్‌మెట్ లో, మార్చి 18న బోరంపెట్ లో, మార్చి 19న వట్టి నాగులపల్లిలో, ఏప్రిల్ 16న ఆదిబట్లలో సాండ్ బజార్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కొన్ని రవాణా సంస్థలు, మరికొన్ని పత్రికలు ప్రభుత్వం నిర్ణయించిన సన్న ఇసుక ధర రూ.1800, దొడ్డు ఇసుక ధర రూ.1600 చాలా ఎక్కువ అని తప్పుడు ప్రచారం చేశాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఫలితంగా బహిరంగ మార్కెట్లో ఒక వారంలోనే సన్న ఇసుక ధర రూ.1900 - 1800, దొడ్డు ఇసుక ధర రూ.1700 - 1600 వరకు దిగివచ్చింది.• గతంలో బహిరంగ మార్కెట్లో టన్ను ఇసుక ధర రూ.24002200 మధ్య ఉండేది. కానీ సామాన్య ప్రజలకు కూడా ఇసుక ధర అందుబాటులో ఉండాలనే ముఖ్యమంత్రి గారి సంకల్పానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడంతో ఇప్పుడు ఇసుక ధర రూ.17001600కు దిగొచ్చింది.• ముఖ్యమంత్రి గారు సాండ్ బజార్స్, స్టాక్‌యార్డ్స్ నుంచి ప్రజలకు ఇంటి వద్దకే ఇసుకను చేర్చే ఒక వ్యవస్థను కూడా రూపొందించాలని ఆదేశించారు. దానికి అనుగుణంగా తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ "https://sand.telangana.gov.in/ TGSandBazaarPortal/Masters/Home.aspx" అనే ఆన్‌లైన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఇసుకను హోమ్ డెలివరీ చేయడం జరుగుతుంది. • ఈ విధానంలో వినియోగదారుడు తాను ఎంపిక చేసిన ఇసుక రీచు నుంచి ఇసుక ధర రూ.400తోపాటు ప్రతి టన్ను, ప్రతి కిలోమీటరుకు నిర్ణయించిన మేరకు రవాణా ఛార్జీలు చెల్లించాలి. ఇందుకోసం 1600 వాహనాలను సిద్ధం ఉంటాయి. 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే ప్రతి కిలోమీటర్ కు రూ.3.75 చొప్పున, 200 కిమీ కంటే తక్కువ దూరం ఉంటే ప్రతి కిలోమీటర్ కు రూ.4.25 చొప్పున ఛార్జీలు వసూలు చేస్తారని తెలిపారు.


# ముమ్మాటికీ కాంగ్రెస్సే విలన్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 30):**



సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎంత దిగజారాడంటే, బసవేశ్వరుడి జయంతిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నాడని మండిపడ్డారు. పదో తరగతి ఫలితాల విడుదలను కూడా తన రాజకీయ అవసరానికి వాడుకున్నాడని, పది గంటలకు విడుదల చేయాల్సిన ఫలితాలను, రెండు సార్లు సమయం మార్చి చివరకు రెండున్నరకు విడుదల చేసి పిల్లల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. విద్యార్థుల మెదళ్లలో విషం నింపుతున్న ముఖ్యమంత్రి ఎక్కడా ఉండడని, రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్ కు నిద్ర పట్టడం లేదని.. కళ్లలో, కడుపులో పెట్టుకున్న విషాన్ని ఆపుకోలేక ఈరోజు బయట కక్కిండని అన్నారు. కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని మరోసారి రుజువు చేసిండు రేవంత్ రెడ్డి కేసీఆర్ అన్నట్లు కాంగ్రెస్ ముమ్మాటికీ తెలంగాణకు విలనే అని పేర్కొన్నారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని కాంగ్రెస్ కు కల్పించి, కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్ అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఎందుకు రావడం లేదని నువ్వే అంటున్నావు, మరోవైపు ప్రజలకు కష్టాలు లేవు, మాది ప్రజా పాలన అంటున్నావు రేవంత్ కు జపాన్ వెళ్లి వచ్చి మైండ్ పాడైనట్లుంది లేకుంటే రజతోత్సవ సభకు వచ్చిన జనాన్ని చూసి మైండ్ బ్లాంక్ అయినట్లుందన్నారు. ఏ పథకం ఆగిపోయిందో చెప్పాలి అంటున్నడు... కేసీఆర్ కిట్టు ఆగిపోలేదా, దళిత బంధు ఆగిపోలేదా, బీసీ బంధు ఆగిపోలేదా, గొర్రెల పంపిణీ ఆగిపోలేదా, రెండు నెలల పింఛన్లు ఆగలేదా, డబుల్ బెడ్ రూం ఇళ్లులు ఆగలేదా, స్కాలర్ షిప్స్ ఆగలేదా, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగలేదా అని హరీష్ రావు ప్రశ్నించారు.

మీ 15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా అంటూ.. ఆరు గ్యారెంటీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు 2500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, 15వేల రైతు భరోసా ఏమైంది అని నిలదీశారు. "నీ సవాల్ ను నేను స్వీకరిస్తున్నా రేవంత్ రెడ్డి.. నువ్వు అన్నట్లు కాళేశ్వరం మీద చర్చ పెడుదామా? రుణమాఫీ మీద పెడుదామా? రైతు బంధు మీద పెడుదామా? నీ బోగస్ 60వేల ఉద్యోగాల మీద పెడుదామా, కులగణన మీద పెడుదామా? దేని మీదైనా చర్చకు సిద్ధం, ప్లేస్, టైం నువ్వే చెప్పు" అని హరీశ్ రావు ప్రతి సవాల్ విసిరారు.



## ఆపరేషన్ కర్రెగుట్ట: పట్టు సాధించిన కేంద్రబలగాలు

**మొదటిపేజీ తరువాయి**

చీఫ్ చేరుకున్నారు. సీఆర్పీఎఫ్ జవాన్లు ఆపరేషన్ గురించి ఐబీ చీఫ్‌కు వివరించారు. కర్రెగుట్టల పైప్రాంతంలో సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే సీఆర్పీఎఫ్ బేస్ క్యాంపును ఏర్పాటు చేయబోతున్నట్టు తెలస్తోంది. దీంతో సీఆర్పీఎఫ్ అటు ఛత్తీస్‌గఢ్ ఇటు తెలంగాణ ప్రాంతాలకు అందుబాటులో ఉంటుంది.

# కులగణనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి**


గుర్తు చేశారు. ఈక్రమంలోనే నేటి భేటీలో కుల గణనను జాతీయ జనాభా లెక్కల్లో చేర్చాలని నిర్ణయించినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ.. కుల గణనను వ్యతిరేకించాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అలాగే చాలా రాజకీయ పార్టీలు కుల గణనను సిఫార్సు చేశాయన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ కోణంలో కుల సర్వేలు చేశాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్, దాని INDIA కూటమిలు కుల గణనను రాజకీయ సాధనంగా ఉపయోగించాయని ఆరోపించారు. కొన్ని రాష్ట్రాలు కులాల జాబితాను బాగానే తయారు చేశాయని.. కానీ మరికొన్ని రాష్ట్రాలు రాజకీయ కారణాల వల్ల సరిగా చేయలేదని పేర్కొన్నారు. ఇలాంటి సర్వేల వల్ల ప్రజల్లో అనుమానాలు వస్తాయన్నారు. రాజకీయాల వల్ల సమాజంలో గందరగోళం ఏర్పడకుండా ఉండాలంటే సర్వేల బదులు జనాభా లెక్కల్లో కులాల వివరాలు సేకరించాలి అని మంత్రి అన్నారు. జనాభా లెక్కల్లో కులాల వివరాలు సేకరించడం వల్ల చాలా ఉపయోగం ఉంటుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏ కులంలో ఎంత మంది ఉన్నారో తెలుస్తుందన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయన్నారు. కులాల మధ్య సమానత్వం కూడా వస్తుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, సామాజిక వర్గాల వారీగా లెక్కలు చేపట్టాలని కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జనాభా లెక్కలు 2021 లోనే చేపట్టాల్సి ఉండగా.. కరోనా సంక్షోభం వలన వాయిదా వేశారు.

అలాగే కేబినెట్‌లో మరిన్ని నిర్ణయాలు తీసుకున్నారు. సిల్చార్‌షిల్లాంగ్ కారిడార్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. 166.8కి.మీ మేర రూ.22,864 కోట్లతో కారిడార్ నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. అలాగే చెరుకు పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.355 ఎఫ్ఆర్పీ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అసోంమేఘాలయ మధ్య కొత్త హైవే నిర్మాణానికి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



# టెన్త్‌లో 92.78% మంది పాస్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 30):**




తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. దో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు.

**సిబిఎస్ఇ తరహాలో మెమోలు**

ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. గురుకులాల్లో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. గత ఏడాదితో పోలిస్తే 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదు అయ్యింది. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ సారి కూడా బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలుర కంటే బాలిలు 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అలాగే రెండు పాఠశాలలు మాత్రం సున్నా శాతం ఫలితాలు పొందాయి. టెన్త్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా 99.29 శాతంతో ప్రథమ స్థానంలో ఉండగా.. వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం.. మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై ఇప్పటికే అధికారులకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చింది. దీంతో ఈ పరీక్ష ఫలితాలు ఈరోజు విడుదల చేశారు.డ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.





# నిత్య ప్రమాదాలు.. దక్కని న్యాయం

- **చట్టాలు ఎన్ని ఉన్నా... అమలుకు నోచుకోని వైనం!**
- **స్థానికులకు ఉపాధి కరువు.. వలస కార్మికులకు చట్టాలు దూరం**
- **ప్రభుత్వాలు ఎవరి పక్షం?**

కార్మికుల సంక్షేమం కోసం ఎన్ని చట్టాలు ఉన్నా అవి యాజమాన్యాలకు చుట్టాలే అని చెప్పాలి. షాద్ నగర్ నియోజక వర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్య, భారీ పరిశ్రమలు సుమారు 300 పై చిలుకు ఉంటాయి. వాటిల్లో కొత్తూరు, నందిగామ, షాద్ నగర్, కొందుర్గ్ మండలాలలో అత్యధికంగా ఉన్నాయి. వీటిల్లో సుమారు 35 వేలకు పైబడి కార్మికులు పనిచేస్తున్నారు. ఈ పరిసరాల్లో నూటికి 80 సాయం కాలుష్య కారక పరిశ్రమలు. కాలుష్యం అధికంగా ఉన్న పరిశ్రమల్లో కార్మికులకు సరైన రక్షణ లేకుండా ఆరోగ్య సంరక్షణ పట్టించుకోకుండా పనిచేయించుకుంటున్నారు.. ఇక స్టీల్ పరిశ్రమల లో పనిచేసే కార్మికుల పరిస్థితి అత్యంత ఘోరం.... ఈ పరిశ్రమలలో అత్యధికంగా ఇతర రాష్ట కార్మికులు పనిచేస్తున్నారు.. వీరికి కార్మిక చట్టాలు దూరం.. అవి ఎలా ఉంటాయో తెలియని దుస్థితి... అంతర్ రాష్ట్రం కార్మిక చట్టం 1979 (Inter state Migrant Workmen Act, 1979) అనేది భారతీయ కార్మిక చట్టం, ఇది ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి పని కోసం వచ్చే కార్మికుల ఉపాధిని నియంత్రించడానికి మరియు వారి సేవా షరతులను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ఏ పరిశ్రమలో చూద్దామన్నా కనిపించదు. ఈ వలస కార్మికులు




ప్రమాదం జరిగి చనిపోతే బయట ప్రపంచానికి తెల్వకుండా శవాలను మాయం చేయటం, ఒక వేళ బయటికి తెలిస్తే నష్ట పరిహారం ఇస్తామని ఒప్పుకొని తరువాత ఎగ్గొటుడు షరా మామూలే...

**తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన ప్రమాదాలలో చనిపోయిన వారు:**

1) 2014 09
2) 2015 11
3) 2016 10
4) 2017 12
5) 2018 09
6) 2019 02
7) 2020 03
8) 2021 02
9) 2022 04
10) 2023 04
11) 2024 08

**ఇవి తెలిసినవి మాత్రమే.. తెలియనివి ఇంకెన్నో?**

ప్రభుత్వం, అధికారులు ఎవరి పక్షం?

ప్రమాదాలు జరిగినప్పుడే అధికార యంత్రాంగం హడావుడి చేయటం తప్పా, పరిశ్రమలలో చట్టప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనేది నిత్య పర్యవేక్షణ ద్వారా మాత్రమే తెలుస్తుంది. మరి అధికారులు ఆ పని చేస్తున్నారా? అంటే లేదనే చెప్పాలి. నిత్య పర్యవేక్షణ ఉంటే కొద్దో గొప్పో ప్రమాదాలని నియంత్రించవచ్చు కదా! ఇది పరిశ్రమల శాఖ అధికారుల పరిస్థితి. ఇక లేబర్ అధికారులు అయితే పిర్యాదు చేస్తే కూడా కాలయాపన చేస్తూ, యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయి!

గత సంవత్సరం జూన్ 29 నాడు సౌత్ గ్లాస్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో కార్మికుల శరీర భాగాలు తెగి చల్లా చెదురుగా పడిపోయాయి. ఆరుగురు మృతిచెందగా, 15 మంది తీవ్రగాయాలపాలయ్యారు. ఆ రోజు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు అందరూ పోయి హడావుడి చేసి వచ్చారు. కానీ ఎన్నడు జరగని విధంగా జిల్లా కలెక్టర్‌తో సహా ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు హుటాహుటిన చేరుకొని తెల్లారే సరికి అన్నీ ఫార్మాలిటీలు ముగించుకొని పోయారు. తెల్లారి అక్కడ పోలీస్ బందోబస్త్... ఆ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించారా? లేదా? నేటికి తెలియదు. మరి ప్రభుత్వం యంత్రాంగం యాజమాన్యాల వైపే అనేది వాస్తవం కాదా!!

**భవన నిర్మాణ కార్మికులకు అందని సంక్షేమం**

ఈ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికులు సుమారు 10 నుండి 15 వేల వరకు ఉంటారు. వీరిలో మేస్త్రీలు, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, వడ్రంగి, వెల్డర్, పెయింటర్, గ్రనేట్ ఇలా 54 రకాల అసంఘటిత కార్మికులు పనిచేస్తునారు. వీరి సంక్షేమం కోసం 1996 లో భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి 11 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. కానీ వీరిలో గుర్తింపు కార్డులు లేని వారు 60 నుండి 70 శాతం ఉంటారు. ఈ పథకాలు కూడా అందని ద్రాక్షే!!!

**స్థానిక యువతకు ఉపాధి ఏది?**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత అప్పటి ప్రభుత్వం స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు 75 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్తూ వచ్చారు. కానీ ఎక్కడా అధికారికంగా ఉత్తర్వులు లేవు. ప్రస్తుత ప్రభుత్వం ఆ ఊసే లేదు. అయినా స్థానికులకు ఉపాధి కల్పిస్తే హక్కులు, చట్టాలు అంటారు. అందుకే ప్రభుత్వాలు మాటలకే పరిమితం అయ్యారనే విమర్శలూ ఉన్నాయి. ఏమైనా కార్మిక చట్టాలు సరిగ్గా అమలు చేసి, కార్మికులకు కనీస వేతనం, కనీస సౌకర్యాలు, ESI, PF లాంటివి వర్తింపజేసి, ఇతర రాష్ట్రాల వారికి అంతర్రాష్ట చట్టాలు అమలు చేసిన నాడే నిజమైన "మే డే".

**నిజాయితీగా చట్టాలు అమలైనప్పడే అధికారులు పని చేస్తారు!**

యాజమాన్యాలకు వత్తాసు పలికినన్ని రోజులు కార్మికులకు న్యాయం జరగదు న్యాయం కోసం ఐక్య పోరాటాలే మార్గం పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్రంలో కార్మికులు తమ హక్కులకోసం ఐక్యంగా పోరాటాలు చేస్తే తప్ప హక్కులు సాధించలేమని రాష్ట్ర కార్మిక సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. ఇప్పటికే కేంద్రంలోని బీజేపీ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లాగా చేసి అమలుకు చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు ఐక్యంగా వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వాలు ఇలా ఉన్నప్పుడు అధికారులు ఎందుకు కార్మికుల కోసం పనిచేస్తారని ప్రశ్నించారు. పరిశ్రమలు రాజకీయ నాయకులకు ఉపాధిగా మారాయని, స్థానిక యువత వలసలు పోవాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ఇది మారాలని, ప్రభుత్వాలలో మార్పు రావాలన్నారు.



---



## మంథనిలో ఒక్కసారిగా ఈదురుగాలులు

- **నెలకొరిగిన చెట్లు**

**జర్నలిస్ట్ డైరీ, కరీంనగర్ (ఏప్రిల్ 30) :**

మంథని మండలంలో ఒక్కసారిగా వీచిన ఈదురుగాలులు ప్రజా జీవినాన్ని స్తంభింపజేశాయి. బుధవారం సాయంత్రం ఒక్క సారిగా ఈదురుగాలులు వీయడంతో పట్టణంతో పాటు సూరయ్య పల్లి, కాకర్లపల్లి, ఎక్లాస్ పూర్ తో పాటు పలు గ్రామాల్లో తీవ్ర గాలులతో చెట్లు రోడ్డుకు అడ్డంగా నేలకొరిగాయి. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన చిరు జల్లులు కూడా పడ్డాయి. రోడ్డుపై చెట్లు, చెట్ల కొమ్మలు పడడంతో వాహనదారులకు అంతరాయం ఏర్పడింది. అదే విధంగా మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దారిలో వేప చెట్టు, కూరగాయల మార్కెట్ దగ్గర మరో చెట్టు నెలకొరిగింది. అదే విధంగా ఎక్లాస్ పూర్, శాస్రుళ్లపల్లి గ్రామంతో పాటు పలు చోట్ల ఇంటిపై కప్పులు లేచి నేలకొరిగాయి. దీంతో ఆస్తి నష్టం తీవ్రంగా వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం కుప్పలపై టార్ఫిన్ లు కప్పడానికి రైతులు నానా అవస్థలు పడ్డారు. అక్కడక్కడ ఈదురు గాలికి కొట్టుకుపోయాయి. దీంతో రైతులు, ప్రజలు భయాందోళన చెందారు.

---



## ఆదివాసులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలి

- **ప్రజాస్వామిక హక్కుల సంఘాల సభ్యులు**

**జర్నలిస్ట్ డైరీ, ఖమ్మం (ఏప్రిల్ 30) :**

ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేసి, శాంతి చర్చలు జరపాలని ప్రజాస్వామిక హక్కుల సంఘాల సభ్యులు తెలిపారు. ఖమ్మం ఎన్ఎస్పీ క్యాంపులోని మంచికంటి భవన్లో బుధవారం ప్రజాస్వామిక హక్కుల సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని కోరారు. ఆపరేషన్ కర్రి గుట్టలు పేరుతో కేంద్రం చేపడుతున్న చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణ పాటించి, శాంతి చర్చలు జరపాలని కోరారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలనీ, ప్రభుత్వాలు రాజ్యాంగ బద్దంగా నడవాలని కోరారు. పారా మిలిటరీ బలగాలతో బల ప్రయోగం కాకుండా, శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.

---

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**జర్నలిస్ట్ డైరీ, మహబూబ్ నగర్ (ఏప్రిల్ 30) :**




అడ్డాకుల మండలంలోని కందూరు జాతీయ రహదారి పై బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి కందూర్ స్టేజ్ వంతెనపై కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ కు వెళ్లే మార్గంలో స్కూటీ వెనుక వైపు నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం అధిగమించేందుకు దారి లేక సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న కారు వేగంగా వచ్చి డీసీఎంను ఢీ కొట్టింది. అదే వైపు నుంచి వస్తున్న లారీ వెనుక వైపు నుంచి కారును ఢీ కొట్టడంతో డీసీఎం లారీ మధ్యలో కారు మొత్తం నుజ్జు నుజ్జు అయ్యింది. కారులో ఉన్న మహిళ శోభారాణి (50) మృతి చెందగా, ఆమె భర్త ఎల్లారెడ్డికి, శోభారాణి తల్లి విమలకు, డ్రైవర్‌కు గాయలైనట్లు తెలిపారు. ముందు ఉన్న స్కూటీని డీసీఎం ఢీ కొట్టడంతో స్కూటీపై వెళ్తున్న రఘుపతి రెడ్డి కూడా గాయాలయ్యాయి.

---




## ఆభరణాల కోసం మహిళ హత్య

**జర్నలిస్ట్ డైరీ, నిజామాబాద్ (ఏప్రిల్ 30) :**

నగదు, బంగారు ఆభరణాల కోసం ఓ మహిళను హత్య చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కేసు వివరాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. లింగంపేటకు చెందిన లక్ష్మి (45) అనే మహిళ భర్త ప్రభాకర్ చనిపోవడంతో కూతురు వివాహం చేసి ఇంట్లోనే ఒంటరిగా నివసిస్తోంది. ఈ నెల 23న ఆమె కూతురు శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసినట్లు తెలిపారు. పలు పోలీస్ స్టేషన్ల లో పాత నేరస్తుడు అయిన గారబోయిన శ్రీకాంత్ పైన అనుమానం వచ్చి పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు. మృతురాలు, నిందితుడు ఇద్దరు కలిసి మృతురాలు ఇంటి ముందు ఉన్న మసీదు నిర్మాణపు పనుల్లో కూలీ పనులకు వెళ్లడంతో పరిచయం ఏర్పడింది. ఇలా మృతురాలి వద్ద బంగారు, వెండి ఆభరణాలతో పాటు కొంత నగదు ఉన్నదని, వాటిని ఎలాగైనా దొంగలించాలని నిర్ణయించుకొన్నాడు. పథకం ప్రకారం ఇంట్లో ఎవరూ లేనిది గమనించి చీరతో ఉరివేసి హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, నగదును దొంగలించి పారిపోయాడు. నిందితుడు గారబోయిన శ్రీకాంత్ లింగంపేట్ మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. ఇతనిపై సుమారు 9 పోలీస్ స్టేషన్ లలో వివిధ రకాల కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిందితుని వద్ద నుంచి ఒక జత బంగారు కమ్మలు, ఒక జత బంగారు మాటీలు, పక్క పుల్లలు, జత వెండి పట్ట గొలుసులు, 4 మెట్టెలు, మృతురాలి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చేదించి, నిందితుడిని గుర్తించి అతని వద్ద నుండి సొత్తును రికవరీ చేసిన ఎల్లారెడ్డి సీఐ, లింగంపేట్ ఎస్సై, కానిస్టేబుల్ మురళి, జవ్వి నాయక్, ఐటీ కోర్ శ్రీనివాస్ లను ఎస్పీ అభినందించారు.

---

## ఇటుక ట్రాక్టర్లతో ముదిగుంట రోడ్డు గుంతలమయం

- **పట్టించుకోని ఉన్నతాధికారులు**
- **అవస్థలు పడుతున్న గ్రామస్తులు**

**జర్నలిస్ట్ డైరీ, మంచిర్యాల బ్యూరో (ఏప్రిల్ 30) :**



జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామం ఎస్సీ కాలనీ దగ్గర సిద్ధి వినాయక ఇటుకల బట్టి ఉంది. ఆ ఇటుకల బట్టి నుంచి యాష్ ను ట్రాక్టర్ల ద్వారా వేరే చోటకు తరలిస్తున్నారు. రోడ్డు మీద నుంచి వెళ్లే ప్రజలకు యాష్ కళ్లలో పడి చాలా ఇబ్బందులు పడుతున్నారని ముదిగుంట గ్రామం నుంచి జైపూర్ మండల యూత్ కార్యదర్శి పోతుగంటి సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ఇలా ట్రాక్టర్లతో ఇటుక బట్టీలకు యాష్ ను తరలించడం వల్ల యాషు రోడ్డు మీద పడి బైక్ లు స్లిప్ అయ్యి కింద పడటం జరుగుతుందని, అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఇలా రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు నడవడం వల్ల తారు రోడ్డు అంతా గుంతల మయమై రోడ్డు దుబ్బల తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, త్వరగా పట్టించుకోని రోడ్డును బాగు చేస్తూ ట్రాక్టర్లు తిరగకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.

---




## కరాటే బ్లాక్ బెల్ట్ అందుకున్న కలువల జయ ప్రసన్న

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్ (ఏప్రిల్ 30) :**

నగరంలో జరుగుతున్న కరాటే పోటీలో తన సత్తా చూపి కలువల జయ ప్రసన్న ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్ మదన్ కుమార్ నుండి కరాటే బ్లాక్ బెల్ట్ ను అందుకున్నారు. మంకీ ఫస్ట్ కుంగ్ ఫూ సెల్ఫ్ డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని నాగోల్ లో గత 4 రోజులుగా ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ నింజా డీ డిగ్రీ అధ్యక్ష తన కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో తెలంగాణ మహారాష్ట్ర ప్రాంతాల నుండి 30 మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరయ్యారు. స్పారింగ్ పటాస్ కర్ర సాము, నాంచాక్, తల్వార్ విభాగాల్లో విన్యాసాలు సాధించిన హాస్టళ్లకు వివిధ హోదాలో బెల్టులు ప్రధానం కాగా బుధవారం జయ ప్రసన్నకు బ్లాక్ బెల్ట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడపిల్లలపై రోజు రోజుకు ఎన్నో అకృత్యాలు జరుగుతున్నాయన్నారు. వాటి నుండి మనలను మనం కాపాడుకునే విధంగా కరాటే మనకు దోహదం చేస్తుందన్నారు. అందుకే ఆడపిల్లలను తల్లితండ్రులు కరాటే క్లాసులకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# కలకలం రేపుతున్న సర్వే
# కూటమికి కష్టకాలమేనా?



ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతోంది. ప్రభుత్వం పాలనతో పాటు సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు నేరుగా ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. అయినా కొంతమంది ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావడం లేదు. తాజాగా విలువడిన ఓ సర్వే ఈ విషయాన్ని చెబుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈసారి కూటమి కచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందని చెప్పిన సర్వే నిపుణుల్లో ప్రవీణ్ పుల్లట ఒకరు. ఆయన చెప్పిన అంచనాలు ఎన్నికల్లో దాదాపు నిజమయ్యాయి. దీంతో కూటమి ఘనవిజయం సాధించింది. అయితే ఇప్పుడు అదే ప్రవీణ్ పుల్లట కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపై సంచలన ట్వీట్ చేశారుకూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చాలామంది పనితీరు ఆశాజనకంగా లేదని ఇప్పటికే పలుమార్లు ట్వీట్ల రూపంలో తన సర్వే అంశాలను వెల్లడించారు ప్రవీణ్ పుల్లట. అయితే తాజా గణాంకాల ప్రకారం ఈసారి 41 మంది కూటమి ఎమ్మెల్యేలకు మళ్లీ టిక్కెట్ రాదని.. వచ్చినా ఓడిపోతారని సోషల్ మీడియాలో సంచలన ట్వీట్ చేశారు. దీంతో ఇది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనున్న తరుణంలో మరిన్ని సంచలన విషయాలు బయటపెడతానంటూ ప్రవీణ్ పుల్లట మరో ట్వీట్ చేశారు. 92 శాతం వన్ టైం ఎమ్మెల్యేలు మొదటి సారి.. చివరిసారి అంటూ మరో కామెంట్ కూడా పెట్టారు. అయితే ఇది ఎవరి గురించి అన్న విషయం మాత్రం చెప్పలేదు. అయితే ప్రవీణ్ పుల్లట త్వరలో మరిన్ని అంశాలు బయట పెడతారా? లేకుంటే హింట్స్ తో సరి పెడతారా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఏపీలో కూటమిఅంతులేని మెజారిటీతో గెలిచింది. 164 అసెంబ్లీ సీట్లతో ఏకపక్ష విజయం సాధించింది. అయితే ప్రభుత్వం ప్రజల అంచనాలకు చేరుకోలేకపోతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంకా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం, అటు పాలన సైతం సజావుగా సాగకపోవడం వంటి కారణాలతో ప్రభుత్వం పై అసంతృప్తి ఉంది. కానీ ఏడాది పాలన కూడా పూర్తి కాకపోవడంతో అది వ్యతిరేకత కు టర్న్ కాలేదు. అయితే ఎన్నికలకు ముందు కూటమికి అనుకూలంగా ఉండే ప్రవీణ్ పుల్లట సర్వే.. ఇప్పుడు వ్యతిరేకంగా మారడం మాత్రం మూడు పార్టీల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదన్న విమర్శలు వస్తున్న తరుణంలో సీఎం చంద్రబాబు కఠిన చర్యలకు ఉపక్రమించాలన్న డిమాండ్ వినిపిస్తోంది2024 ఎన్నికల్లో చాలామంది కొత్తవారికి అవకాశం ఇచ్చారు. దాదాపు 80 నుంచి 100 మంది కొత్తగా ఎన్నికైన వారే. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు చంద్రబాబు. ప్రజలు బాధ్యతతో ఈ విజయాన్ని కట్టబెట్టారని.. దీనిని నిలుపుకోవాల్సిన అవసరం ఉందని కూడా చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎమ్మెల్యే పై ఉందని తేల్చి చెప్పారు. అటు తర్వాత కూడా వర్క్ షాపులు నిర్వహించి మరి చాలా అంశాలపై గట్టిగానే హెచ్చరికలు పంపారు. అయినా సరే కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలిలో మార్పు రావడం లేదు. మరి ఈ సర్వేతోనైనా జాగ్రత్త పడతారా? లేదా? అన్నది తెలియాలి.

# కమ్యునిస్టు గాంధీ సుందరయ్య



పుచ్చలపల్లి సుందరయ్య ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కుల వ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు.

పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసు లోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు. 1952 లో సుందరయ్య మద్రాసు నియోజక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యాడు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యాడు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగాడు. మళ్ళీ కొంత కాలం విరామం తరువాత 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు శాసన సభ సభ్యునిగా ఉన్నాడు. తను మరణించే సమయానికి సుందరయ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సాధారణ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు.

# మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం

- **కార్మికులకు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు**




మే డే!.. కార్మిక దినోత్సవం... ప్రతి ఏడాది మే 1 వ తేదీ నాడు జరుపుకునే స్మారక దినం. చాలా దేశాలలో మే దినం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవం తో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం మరియు కార్మికుల ఐక్యతను గర్విస్తాయి.కొన్ని పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా మార్చాయి. కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయి. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. తమ హక్కుల కోసం రక్తార్పణం చేసి కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికి కొత్త వెలుగులు అందించిన చరిత్ర మే డే కు ఉంది. అందుకే నాడు కార్మికులు 8 గంటల పనిదినం కోసం పోరాడారు. ప్రాణాలు సైతం త్యాగం చేసి కార్మిక ప్రపంచానికి చీకటిని చెరిపేసి వెలుగునందించారు.

**వారి పోరాటం నేటి సమాజానికి సైతం స్ఫూర్తిమంతం**

19వ శాతాబ్దంలో పెట్టుబడిదారులు కార్మికులను చేస్తున్న దోపిడీని గ్రహించి మార్క్సిస్టు మూల పురుషుడు కార్ల్ మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకం కండి... పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప... అని ఇచ్చిన నినాదానికి కార్మికుల నుంచి ఉవ్వెత్తున స్పందిన వచ్చింది. ఇంగ్లాండ్ యురోపియన్ దేశాల్లో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో అటు కార్మిక రంగం అంతేవేగంగా విస్తరించింది. ఈ పారిశ్రామిక విప్లవం ప్రారంభ దినాల్లో శ్రామికులను యాజమాన్యాలు, బానిసల్లా పనిచేయించుకునే వారు. కార్మికులకు కనీస సౌకర్యాలు, తగిన వేతనం, కల్పించకపోగా రోజుకు 18 20 గంటలు పనిచేయించే వారు. దీంతో కార్మికులు మొదటిసారిగా 1806లో తిరుగుబాటుకు చేశారు. బ్రిటన్‌లో ప్రారంభమైన ఈ తిరుగుబాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటు యూరప్, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలకు పాకింది. 8 గంటలు పనిదినం, 8 గంట నిద్ర, 8 విశ్రాంతి కావాలంటూ అటు యూరప్ లోను, ఇటు అమెరికాలోని కార్మికులు ఉద్యమించారు. ఈ తిరుగుబాటు మొత్తానికి అమెరికా ఫెడరేషన్ ఆఫ్ లేబర్స్ యూనియన్ నాయకత్వం వహించింది. చికాగో నగరంలో 1886మే 1న హే మార్కెట్ ప్రాంతంలో కార్మికుల హక్కుల కోసం భారీ నిరసన ప్రదర్శన జరిపారు. ఈ ర్యాలీని చెదరగొట్టేందుకు అమెరికా ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పింది. దీంతో రెచ్చిపోయిన పోలీసులు ప్రదర్శనపై కాల్పులు జరిపారు. నలుగురు కార్మికులు తుపాకీ తుటాలకు బలయ్యారు. కాల్పులకు వ్యతిరేకంగా మే 4న మరో నిరసన సభ ఏర్పాటు చేశారు. ఈ సభనూ చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసులు మరోసారి ప్రతాపాన్ని చూపారు. స్వైర విహారం చేశారు. దీంతో చికాగో లోని హే మార్కెట్ రక్తంతో పూర్తిగా తడిసి ముద్దైంది. అక్కడే ఆవిర్భవించింది ఈ అరుణపతాకం. ఆ విధంగా మే 1 ప్రపంచ కార్మిక వర్గ విప్లవపోరాట ఉద్యమ చరిత్రలు రక్తాక్షరాలతో లిఖించదగింది. ఆనాటి పోరాటాలు ఒక్క చికాగో నగరమేగాక ప్రపంచం నలుమూలల వ్యాపించాయి. ఆ రకంగా మొదలైన మే డే నాటి నుంచి మన దేశంలో వామపక్షాల ఆధ్వర్యంలోని కార్మికులు, ఉత్సవాలను జరుపుతున్నారు. నాటి నుంచి నేటి వరకు అనేక రూపాల్లో కార్మికులు తమ పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నారు.

**హౌరా రైల్వేస్టేషన్‌లో సమ్మె**

భారతదేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. అయితే అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1923లో మొదటిసారి మన దేశంలో 'మే డే'ను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10, 12 గంటలు పనిచేయిస్తున్నారు. 1886లో ఆరంభమైన ఈ ఉద్యమం నేటికీ కార్మిక కర్తవ్యాల్ని తెలియజేస్తోంది. మార్కెట్ శక్తుల శ్రమ దోపిడీపై నిలదీయాల్సిన సమన్నం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరియాలి. ఈరోజు మే డే మనందరిలో కొత్త స్ఫూర్తిని రగిలించాలి. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాలి. ఈ మేడే మనకు కొత్త స్ఫూర్తినిస్తుందని ఆశిద్దాం.

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )




# అంతు చిక్కని
# కమల వ్యూహం

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కొత్త పంథాను ఎంచుకుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అంతే కాదు వారికి పదవులను కేటాయించడంలోనూ ముందుంటున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోమాత్రం పూర్తి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత కొన్నేళ్ల నుంచి బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే పట్టు బిగించుకోవడానికి, పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అంతే కాకుండా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని బలమైన సంకేతాలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం క్యాడర్ లోకి పంపే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నేతలను కూడా పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కట్టబెడుతుండటం చర్చనీయాంశమైంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణను తీసుకుంటే అక్కడ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చినప్పటికీ ఆమెకు పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమించడమే కాకుండా తర్వాత పార్లమెంటు టిక్కెట్ కూడా ఇచ్చారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఎంపీ సీటును కేటాయించారు. అదే మాదిరిగా టీఆర్ఎస్ లో సుదీర్ఘకాలం ఉండి వచ్చిన ఈటల రాజేందర్ కు కూడా ప్రాధాన్యత ఇస్తూ పార్లమెంటుకు ఎన్నికయ్యేలా చర్యలు తీసుకుంది. కాకపోతే తెలంగాణలోనూ కేంద్ర మంత్రి పదవులు మాత్రం పార్టీని నమ్ముకున్న వారికే ఇచ్చింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తొలి నుంచి బీజేపీలో కిందిస్థాయి నుంచి పనిచేసి వచ్చిన వారికి అవకాశం కల్పించింది. రాజ్యసభ స్థానం కూడా సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణ్ కు ఇచ్చింది. తమిళనాడులో కూడా అన్నాడీఎంకే నుంచి వచ్చిన నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన పురంద్రీశ్వరికి, కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక మంత్రి పదవుల విషయానికి వచ్చే సరికి పార్టీలో కొత్తగా చేరిన వారికి కాకుండా బీజేపీ సిద్ధాంతాలను నమ్మిన వారికి అందలం ఎక్కించారు. రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు. అలాగే కేంద్ర మంత్రి పదవి కూడా నరసాపురం నుంచి తొలి సారి ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేశారు. ఈ నిర్ణయాలన్నీ పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపగా కూటమి లోని మిత్ర పక్షాలే ఒకింత ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి.


సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న... తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి కూడా ఎవరికీ తెలియని పేరున్న నేతను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడిగా నేడు బీజేపీకి చెందిన పాక వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. భీమవరానికి చెందిన పాక వెంకట సత్యనారాయణను అనూహ్యంగా బీజేపీ ఎంపిక చేసింది. పాక వెంకట సత్యనారాయణ బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎంపిక చేయడంతో బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నట్లయింది. పాక వెంకట సత్యానారాయణ ఎంపికతో బీజేపీ స్ట్రాటజీఏందో అర్థమవుతుంది. బీజేపీ చాలా ముందు చూపుతో ఇలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.



# వ్యాపారం మీది, పెట్టుబడి ప్రభుత్వానిది..

- **యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు**

**జర్నలిస్ట్ డైరీ విజయవాడ (ఏప్రిల్ 30)**



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ఎక్కువ దృష్టి పెట్టింది. ప్రతి ఇంటికి వ్యాపారవేత్తలను సిద్ధం చేస్తానంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వం ఆ దిశగా చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ హామీలో భాగంగా ప్రభుత్వం కొత్తగా ఓ స్కీమ్ తీసుకొచ్చింది. దీని ద్వారా ఔత్సాహికులు సొంతగా వ్యాపారాలు చేసుకోవడమే కాకుండా పది మందికి పని కల్పించేందుకు వీలు అవుతుంది. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా ఔత్సాహికులకు లోన్ ఇచ్చే స్కీమ్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇందులో లోన్ తీసుకున్న వారంతా వ్యవసాయం, దాని అనుబంధ సంస్థలు, రవాణా, పరిశ్రమలు, సేవల రంగం, వ్యాపార రంగాల్లో నిలదొక్కుకునేలా ప్రయత్నాలు చేయవచ్చు. ఉపాధి పొందడమే కాకుండా తోటి వారికి కూడా పని కల్పించే అద్భుతమైన అవకాశానని ప్రభుత్వం కల్పిస్తోంది. ప్రస్తుతానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్‌లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మే పదో తేదీ వరకు అప్లై చేసుకోవడానికి గడువు ఇచ్చింది. ఇలా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ తీసుకొని 32 రకాల వ్యాపారాలు చేసుకోవచ్చు. ఇందులో కొన్నింటికి మినిమం అర్హత పెట్టారు. మరికొన్నింటికి అసలు ఎలాంటి విద్యార్హత లేకుండానే అప్పులు ఇవ్వబోతున్నారు.

ఈ స్కీమ్ పొందాలంటే అర్హతలు ఏంటీ?

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే లోన్ పొందాలంటే లబ్ధిదారుడు ఏదైనా SC కమ్యూనిటీకి చెందినవారై ఉండాలి. కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి. ఏపీకి చెందిన వ్యక్తులే ఈ స్కీమ్‌కు అర్హులు. లబ్ధిదారుడి వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (BPL) వర్గంలో ఉండాలి.

మొదటి లబ్ధిదారుడు https://apobmms.apcfss.in/ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రాథమిక వివరాలు నమోదు చేయాలి. అనంతరం యూజర్ ఐడి & పాస్‌వర్డ్ వస్తుంది. యూజర్ ఐడి అంటే రిజిస్ట్రేషన్ కోసం ఇచ్చిన మొబైల్ నంబర్. పాస్‌వర్డ్ అంటే ఆ నెంబర్‌కు వచ్చే OTP దీని ఆధారంగా లాగిన్ అవ్వాలి. అనంతరం రెండో దశలో లబ్ధిదారుడు తన దరఖాస్తు పూర్తి చేయడానికి అడ్రెస్, కులం, విద్యార్హతలు, పథకం వివరాలు పూర్తి చేసి స్కీమ్‌లోకి లాగిన్ అవ్వాలి. అప్లై చేసిన తర్వాత దరఖాస్తుదారుడు అప్లికేషన్ ప్రింట్ తీసుకోవాలి. ఎస్సీ కార్పొరేషన్ మూడు విభాగాల్లో రుణాలు ఇస్తుంది. మొదటి విభాగంలో ఉన్న వారికి రూ.3 లక్షలలోపు పెట్టుబడి వ్యయం యూనిట్లు అందజేస్తారు. రెండో విభాగంలో రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలలోపు వారికి పెట్టుబడి సాయం అందజేస్తారు. మూడో జాబితాలో రూ. పది లక్షలపైన ఆర్థిక సాయం చేస్తారు. మొదటి కేటగిరిలో లబ్ధిదారులకు ప్రభుత్వం 60 శాతం సాయం చేస్తుంది. బ్యాంకులు 35 శాతం రుణం ఇస్తాయి. ఐదు శాతం లబ్ధిదారులు వాటా పెట్టుకోవాల్సి ఉంటుంది. గరిష్టంగా ఈ కేటగిరిలో లక్ష రూపాయల వరకు సబ్సిడీ పొందవచ్చును. రెండో కేటగరిలో ప్రభుత్వం నుంచి 40 శాతం సాయం అందనుంది. బ్యాంకులు 55 శాతం వరకు రుణాలు ఇస్తాయి. మిగిలిన ఐదు శాతం లబ్ధిదారులు పెట్టుబడి పెట్టుకోవాలి. ఈ కేటగిరిలో ఇచ్చే రాయితీలు ఇతర ఫెసిలిటీసే మూడో కేటగిరికి కూడా వర్తిస్తాయి.

# సింహాచలం ఘటన..

- **మృతుల కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం: సీఎం చంద్రబాబు**

**జర్నలిస్ట్ డైరీ ఆంధ్రప్రదేశ్ (ఏప్రిల్ 30)**



సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి.. గోడకూలి ఎనిమిది మంది భక్తులు మృతి ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.



# బాబు ఏడాది పాలనలోనే ఇంతటి దారుణాలు చూడాల్సి వచ్చింది - వైఎస్ జగన్

**జర్నలిస్ట్ డైరీ ఆంధ్రప్రదేశ్ (ఏప్రిల్ 30)**

చంద్రబాబు ఏడాది పాలనలోనే దారుణమైన పరిస్థితులు.. అదీ ఆలయాల్లో చూడాల్సి వస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సింహాచలం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సింహాచలంలో గోడ కూలిపోయి ఏడుగురు చనిపోయారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వైకుంఠ ఏకాదశి నాడు కూడా ఇలాగే చేశారు. నాడు తిరుపతిలో జరిగిన తోపులాటలో ఆరుగురు చనిపోయారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ఈ ప్రభుత్వానికి తెలీదా?. లక్షల మంది భక్తులు వస్తారని తెలిసి కూడా నిర్లక్ష్యం వహించారు. కనీస సౌకర్యాలు కూడా లేవని భక్తులు చెబుతున్నారు.

ఆరు రోజుల కిందట గోడ కట్టడం మొదలుపెట్టారు. రెండు రోజుల కిందట పూర్తి చేశారు. పదడుగుల ఎత్తు.. డెబ్బై అడుగుల పొడవుతో గోడ కట్టారు. కనీసం ఎటువంటి టెండర్లు లేకుండా ఈ గోడ పని పూర్తి చేశారు. దాదాపుగా సంవత్సరం అయ్యింది చంద్రబాబు అధికారంలోకి వచ్చి. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకి తెలియదా?. జరుగుతుందని తెలిసి కూడా ముందే గోడ కట్టే కార్యక్రమం చేపట్టలేకపోయారు?. ముందస్తు ఏర్పాట్లపై ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు. మంత్రుల కమిటీ ఏం చేసిందసలు?. కాంక్రీట్ గోడతో కట్టాల్సిన చోట.. ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మించారు. కనీసం నాణ్యంగా ఆ గోడను ఎందుకు నిర్మించలేకపోయారు?. వర్షం పడిందని తెలుసు. చందనోత్సవం సందర్భంగా ప్రతీసారి వర్షం పడుతుందని తెలుసు. అయినా రెండు రోజుల కిందట కట్టిన ఆ గోడ పక్కనే క్యూ లైన్ పెట్టారు. చంద్రబాబు ఏడాది పాలనలో దారుణాలు చూడాల్సి వస్తోంది. రాజకీయాల కోసం తిరుమల లడ్డూ ప్రసాదం పై తప్పుడు ప్రచారం చేశారు. తొక్కిసలాట ఘటనలో ఏడుగురిని బలిగొన్నారు. తిరుమల గోశాలలో గోవులు కూడా చనిపోయాయి. అంతకు ముందు గోదావరి పుష్కరాల్లో 29 మందిని బలిగొన్నారు. ఇన్ని జరుగుతున్నా చర్యలు లేవు. ఎందుకంటే అన్నింటిలోనూ చంద్రబాబే దోషి. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారు. బాధ్యులపైనా కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటివి పునరావృతం కావని చంద్రబాబుకి వైఎస్ జగన్ హితవు పలికారు.



# భూ భారతి అవగాహన సదస్సులో రైతు ఆత్మహత్యాయత్నం

**జర్నలిస్ట్ డైరీ, నల్గొండ (ఏప్రిల్ 30) :**

భూభారతి అవగాహన సదస్సులో ఓ రైతు ఒంటిపై పెట్రోల్ పోసుకొని రైతు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన సంఘటన సూర్యాపేట జిల్లా చింతల పాలెం మండలంలో బుధవారం చోటుచేసుకుంది. చింతలపాలెంలో మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన దొంగల నాగరాజు అనే రైతు తనకు 187, 290 సర్వే నెంబర్ లో భూమి ఉందని కానీ అది తనకు రిజిస్ట్రేషన్ కావడం లేదని మనస్థాపం చెంది రైతు భరోసా అవగాహన సదస్సులో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్నవారు పోలీసులు ఆ పెట్రోల్ బాటిల్ ని తీసుకున్నారు. అంతలోనే ఆ సభకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ అక్కడికి చేరుకోవడంతో ఈ సంఘటన ఆయన దృష్టికి వెళ్ళింది. వెంటనే బాధితునితో మాట్లాడుతూ.. నీలాంటి భూముల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టం వచ్చిందని చెప్పారు. దీనివల్ల నిజమైన రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు... బాధితుడు నాగరాజు కు సంబంధించిన భూముల వివరాలను వెంటనే సేకరించి తనకు అందజేయాలని కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ఆర్డిఓ శ్రీనివాసులకు తహశీల్దార్ సురేందర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. దీనిపై విచారణ జరిపి వాస్తవాలు తెలుసుకొని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

- **పాల్గొన్న రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ.**

**జర్నలిస్టు డైరీ, మంచిర్యాల బ్యూరో (ఏప్రిల్ 30) :**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి.కమలాకర్, ఏఆర్ఎస్ఐ ఎం.నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ సుందర్ రావు లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతో పాటు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుల గణనను స్వాగతిస్తున్నాం

- **ఎంపీ ఆర్ కృష్ణయ్య**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్ (ఏప్రిల్ 30) :**



కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం ప్రకటించిన కుల గణన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. కులగణన కోసం జాతీయ స్థాయిలో పని చేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ను బుధవారం హైదరాబాద్ లోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని అనేక పోరాటాలు చేశామని కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు. అనంతరం బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో కుల గణన సాధన కోసం ఢిల్లీలోని అన్ని రాజకీయ పార్టీలను కలుస్తూ పార్టీల మద్దతును కూడగట్టామని, అన్ని రాజకీయ పార్టీలు ఈ డిమాండ్కు మద్దతు తెలిపాయని, ఆర్ఎస్ఎస్ కూడా మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రిలకు కోటి సంతకాలతో వినతి చేశామని, కేంద్ర మంత్రి అమిత్ షా, కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అతవలే, బిల్ వర్మలను పదుల సార్లు కలిసి వినతి చేశామని అన్నారు. అదే విధంగా జంతర్ మంతర్ ధర్నాలు, ఢిల్లీలో, హైదరాబాద్ లో సదస్సులు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో సత్యాగ్రహ దీక్షలు చేశామని, గతంలో తెలంగాణలో 12 రోజుల ఆమరణ దీక్ష చేశామని, ఢిల్లీలో 22 రోజుల సత్యాగ్రహ దీక్ష చేశామని అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కుల గణన చేపడుతూ తీర్మానం చేయడానికి స్వాగతిస్తున్నామని కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రకటించారు, అదే రకంగా చట్టసభల్లో బీసీల వాటా కోసం, విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో మేమెంతో మాకంత వాటా అనే నినాదంతో పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుడికాల భాస్కర్, వ్యాసబట్టు మధుసూదన్ రాజు, చిలకమర్రి శ్రీనివాస్, జిలకల లక్ష్మణరావు, సాయిబాబా, మురళి, కత్తుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో బాలిక మృతదేహం లభ్యం

**జర్నలిస్ట్ డైరీ, నల్గొండ (ఏప్రిల్ 30) :**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో బాలిక మృతదేహం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కళ్యాణ కట్ట దగ్గర ఉన్న డార్మెంటరీ హాల్లో ఒక బాలిక శవం పడి ఉండడాన్ని భక్తులు, దేవస్థానం సిబ్బంది గమనించారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. మృతి చెందిన బాలికకు 10 నుంచి 12 సంవత్సరాలు ఉండవచ్చునని భావించారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. బాలిక మృతిపై విచారణ చేపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ

- **భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత**
- **మనిషికి ఆధార్ కార్డు లాగానే భూమికి భూదార్**
- **పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 30) :**




భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 లో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్థాయని, భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూ భారతి చట్టంలోఅప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనది అని, రైతుకు ఒక వేళ అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చని, భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, శేరిలింగంపల్లి తహశీల్దార్ వెంకారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ చంద్రారెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా మాసు సుధాకర్ గారు నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారికి ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు.
దాసారపు రాజు, న్యాయవాది, బెల్లంపల్లి, రాసమల్ల శ్రీనివాస్ హైకోర్టు న్యాయవాది మరియు మిత్రులు, శ్రేయోభిలాషులు

మంచిర్యాల జిల్లా ప్రాంత ప్రజలకు,
కార్మికులకు, కర్షకులకు
మే డే
శుభాకాంక్షలు



మాసు సుధాకర్
అడ్వకేట్



# ఇది తెలంగాణ ప్రభుత్వ విజయం

- **టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**జర్నలిస్ట్ డైరీ తెలంగాణ (ఏప్రిల్ 30):**

కులగణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయం కేంద్ర ప్రభుత్వం జన గణన తో పాటు కుల గణన నిర్వహిస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయం, దేశ చరిత్రలో మొదటిసారిగా కుల గణన నిర్వహించిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. కుల గణన తో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కుల గణన సర్వే నిర్వహించడం జరిగింది.

జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. కుల గణన తో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కుల గణన సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో మొదటిసారిగా కుల గణన నిర్వహించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే శాస్త్రీయంగా కులగణనను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు మహేష్ గౌడ్. కులగణన లెక్కల ఆధారంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ బీసీలకు 42% రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కాంగ్రెస్ నిర్వహించిన కుల గణనను ఇంతకాలం అపహాస్యం చేసిన బీజేపీ ఇప్పుడు దారిలోకి రావడం శుభ పరిణామని.. ప్రజాభీష్టానికి లొంగి కులగణనను చేపట్టాలని నిర్ణయంచిన కేంద్ర ప్రభుత్వం అదే బాటలో తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని టీపిసిసి చీఫ్ డిమాండ్ చేశారు.



# చిలుకూరు అర్చకుడిపై నిరాధార ఆరోపణలు

- **రాఘవ రెడ్డి యూట్యూబ్ చానెల్‌పై ఫిర్యాదు**

**జర్నలిస్ట్ డైరీ తెలంగాణ (ఏప్రిల్ 30):**

ఎస్‌సీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఈ రోజు చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు శ్రీ రంగ రాజన్‌పై చేస్తున్న నిరాధార ఆరోపణలు మరియు అపార్థక ఇంటర్వ్యూలు చేస్తున్న రాఘవ రెడ్డి పై, అలాగే ఆ ఇంటర్వ్యూలు ప్రసారం చేసిన పలు యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్‌పై సైఫాబాద్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది.

ఈ ఫిర్యాదును కొంపల్లి అరవింద్ కుమార్ (సిటీ జర్నల్ సెక్రటరీ) మరియు గోషామహల్ కోకన్వీనర్ చంద్ర కిషోర్ తదితరులు కలిసి పోలీసులకు అందించారు. ఈ ఆరోపణలు ఆలయ ప్రధాన అర్చకుని గౌరవాన్ని దిగజార్చేలా ఉన్నాయని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు ఒప్పందం

- **అనేది అంత తొందరగా కొలిక్కి వచ్చే వ్యవహారం - రష్యా**

**జర్నలిస్ట్ డైరీ అంతర్జాతీయం (ఏప్రిల్ 30)**

ఉక్రెయిన్ శాంతి ఒప్పందం విషయంలో రష్యా కీలక వ్యాఖ్యలు చేసింది. యుద్ధం ముగింపును త్వరితగతిన కొలిక్కి తీసుకురాలేని ఓ సంక్లిష్ట వ్యవహారంగా పేర్కొంది. దీనికి ముందు పరిష్కరించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయని తెలిపింది. ఉక్రెయిన్ రష్యా యుద్ధానికి తెరదించేందుకు అమెరికా (USA) ఒత్తిడి తీసుకొస్తున్న వేళ ఈమేరకు స్పందించింది. ''శాంతి చర్చలకు ముందు కాల్పుల విరమణకు రష్యా అధ్యక్షుడు పుతిన్ సిద్ధంగా ఉన్నారు. అయితే, ఒప్పందం కుదుర్చుకునే ముందు కొన్ని ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. కొన్ని విభేదాలను పరిష్కరించుకోవడం అవసరం'' అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పెస్కొవ్ తెలిపారు. శాంతి ఒప్పందం కోసం ముందస్తు షరతులు లేకుండా ప్రత్యక్ష చర్చల్లో పాల్గొనేందుకు పుతిన్ కూడా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ''యుద్ధం ముగింపు విషయంలో వేగవంతమైన పురోగతి ఉండాలని అమెరికా కోరుకుంటోంది. కానీ.. ఇది చాలా క్లిష్టమైన వ్యవహారం. అంత త్వరగా ముగిసే అంశం కాదు. ఈ ఒప్పందానికి ముందు అనేక అంశాలను పరిష్కరించాల్సి ఉంది. దీన్ని వాషింగ్టన్ అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నాం'' అని పెస్కొవ్ తెలిపారు. మరోవైపు.. 108 డ్రోన్లతో రష్యా తాజాగా దాడులు చేసిందని, ఖర్కీవ్‌లో 45 మంది పౌరులు గాయపడ్డారని ఉక్రెయిన్ తెలిపింది.

# సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు

**జర్నలిస్ట్ డైరీ విజయవాడ (ఏప్రిల్ 30)**



ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. వేల సంఖ్యలో అనర్హులను గుర్తిస్తున్నారు. వికలాంగుల పెన్షన్లలో ఇప్పటి వరకు 65వేల మంది అనర్హులను గుర్తించారు. పెన్షన్ల తనిఖీ పూర్తయ్యే నాటికి ఈ సంఖ్య మరింత పెరుగనుంది.ఏపీలో సామాజిక పెన్షన్ల తనిఖీలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనర్హులకు పెన్షన్లు చెల్లిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో ఏపీ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ల తనిఖీ చేపట్టింది. వికలాంగులకు రూ.6 వేల నుంచి రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులు వాటిని దక్కించుకుంటున్నారు.ఏపీప్రభుత్వం అందిస్తోన్న సామాజిక పెన్షన్లను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పొందుతున్నవారి డొంక కదులుతోంది. గత మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక పెన్షన్లను వైద్య బృందాలతో తనిఖీ చేయిస్తోంది. ఈ క్రమంలో బోగస్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారిని పెద్ద సంఖ్యలో గుర్తించారు.ఏపీలో నెలకు రూ.6 వేలు నుంచి రూ.15వేల వరకు సామాజిక పెన్షన్లను చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో తొలిదశలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న వారిలో అనర్హులను గుర్తించి వాటిని తొలగించారు.రెండో దశలో మార్చి నుంచి రూ.6 వేల పెన్షన్ పొందుతున్న వారికి క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించిన అనర్హులను తొలగిస్తున్నారు. శారీరక వైకల్యంలో భాగంగా అయిదు విభాగాల్లో ప్రతి నెల 8లక్షల మందికి రూ.6 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఆరోగ్య శాఖ, సెర్ప్ అధికారుల బృందాలు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. లబ్దిదారులను ఎంపిక చేసిన ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం సూచించింది. మొత్తం పెన్షనర్లలో 4లక్షల మంది ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న వారున్నారు. మిగిలిన వారిలో ఈఎన్టీ, కంటి చూపు లోపం, మానసిక వైకల్యం ఇతర సమస్యలున్న వారున్నారు.ఇప్పటి వరకు 3 లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేయగా వారిలో సుమారు 65 వేల మంది అనర్హులను గుర్తించారు. పది వేల మందికి వైకల్యం ఉన్నా.. పెన్షన్ పొందే స్థాయిలో శారీరక వైకల్యం లేదు. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో అనర్హులుఅధికంగా ఉన్నట్లు గుర్తించారు. నెల్లూరు, అనంత పురం, కర్నూలు, తిరు పతి జిల్లాల్లో అనర్హులు పట్టుబడుతున్నారు. అంగవైకల్యం, మానసిక, ఈఎన్టీ సమస్యలున్న వారికి నవంబర్ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నెలకు రూ.15 వేల పెన్షన్ పొందే 24,091 మందిలో 7,256 మంది అనర్హులలను గతంలోనే గుర్తించారు. మిగిలిన 70% లో 31.29% మంది రూ.6వేల పెన్షన్‌కు మాత్రమే అర్హత ఉంది.తక్కువ వైకల్యం ఉన్న వారికి 40శాతానికి పైగా వైకల్యంగా నమోదు చేయడంతో వారికి రూ.6వేల పెన్షన్ లభిస్తోంది.

# సాకే కు ప్రమోషన్ శైలజానాథ్ వైసీపీ ఇంఛార్జ

**జర్నలిస్ట్ డైరీ విజయవాడ (ఏప్రిల్ 30)**



2024 ఎన్నికల ఫలితాలతో డీలాపడిన వైసీపీలో పునరుత్తేజం తెచ్చేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో పదవుల భర్తీ చేపడుతున్నారు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మించాలని భావిస్తున్న వైఎస్ జగన్.. ఆ క్రమంలో పలు స్థానాలకు ఇంఛార్జులను, సమన్వయకర్తలను నియమిస్తున్నారు. తాజాగా శింగనమల నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను.. వైఎస్ జగన్ నియమించారు. 2024 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి వీరాంజనేయులును వైఎస్ జగన్ బరిలో నిలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన జొన్నలగడ్డ పద్మావతిని కాదని.. వీరాంజనేయులను బరిలో దింపారు. టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసిన నేపథ్యం ఉన్న వీరాంజనేయులుకు టికెట్ ఇవ్వటం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ చేతిలో వీరాంజనేయులు ఓటమి పాలయ్యారు.అయితే తాజా రాజకీయ పరిస్థితుల్లో సాకే శైలజానాథ్‌ను శింగనమల వైసీపీ ఇంఛార్జిగా జగన్ నియమించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సాకే శైలజానాథ్ 2025 ఫిబ్రవరిలో వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి వైసీపీ తరుపున కూటమి ప్రభుత్వ విధానాలపై గళమెత్తుతున్నారు. తాజాగా ఆయనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తూ జగన్ నిర్ణయించుకోవడం విశేషం. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ద్వారా సాకే శైలజానాథ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. శింగనమల నుంచి 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా కూడా పనిచేశారు.అయితే రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి దిగజారింది. ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థులను కూడా బరిలో దింపలేని పరిస్థితికి చేరుకుంది. అయినప్పటికీ సాకే శైలజానాథ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. 2022లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా సాకే శైలజానాథ్ పనిచేశారు. అయితే 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు శైలజానాథ్ టీడీపీలో చేరతారనే ప్రచారం జరిగింది. జేసీ దివాకర్ రెడ్డిని కలవడంతో సాకే శైలజానాథ్ టీడీపీలో చేరబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శింగనమల నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో వైఎస్ జగన్‌ను కలిసిన సాకే శైలజానాథ్ వైసీపీలో చేరారు. ఇప్పుడు శింగనమల వైసీపీ ఇంఛార్జిగా నియమితులయ్యారు.

# 16 నెలలుగా జీతం తీసుకుంటూ ఫామ్ హౌజ్‌లోనే

- **అసెంబ్లీకి రాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు?**
- **ఎల్కతుర్తి సభకు అన్ని విధాల సహకరించాం**
- **బీఆర్‌ఎస్ అధినేతపై సీఎం రేవంత్ సీరియస్**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 30):**

ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కోతుల గుంపునకు అప్పగించినట్లయిందంటూ సీఎం ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేత కుటుంబం తెలంగాణ మీద పడి దోచుకుందన్నారు. 'తెలంగాణ ఆగమైంది.. కాంగ్రెస్ విలన్' అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం తీవ్రంగా మండిపడ్డారు. మరో పదేళ్లు దోచుకోవడం ఆగిందని తెలంగాణ ఆగమైందా? తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం, రైతు రుణమాఫీ, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రైతుబంధుపై చర్చిద్దామా? అంటూ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు కేసీఆర్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. ''బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసుకుంటే బస్సులు ఇవ్వాలని చెప్పాం. సభకు అవసరమైన వెసులు బాటుకల్పించాలని అధికారులను ఆదేశించాం. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం బలంగా ఉండాలి. బీఆర్ఎస్ సభకు మేం సంపూర్ణంగా సహకరించింది నిజం కాదా? ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంలో ఎక్కడా మంచి కనబడటం లేదా? ప్రభుత్వాన్ని భుజం తడుతూ వైఫల్యాలను ప్రశ్నించాలి. మా వైఫల్యాలపై ఎండగట్టాలి.. కానీ, ప్రతిపక్ష నేత ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా ప్రభుత్వ వసతులు అనుభవిస్తున్నారు. 16 నెలలుగా జీత భత్యాలు తీసుకొని ఫాంహౌస్‌లోనే ఎందుకు ఉంటున్నారు? అని నిలదీశారు.

# బిజెపి నాయకులు అధికార మదంతో వ్యవహరిస్తున్నారు..

**జర్నలిస్ట్ డైరీ ఆంధ్రప్రదేశ్ (ఏప్రిల్ 30)**



బీజేపీ నాయకులు అధికార మదంతో వ్యవహరిస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. ఏపీలో వైసీపీ ఉన్నా.. కూటమి ఉన్నా అధికార పెత్తనం మాత్రం బీజేపీదేనని అన్నారు. గత పదకొండేళ్లుగా రాష్ట్రాన్ని మోదీ నాశనం చేశారని.. టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులూ ఎలాగూ పశ్నించరని.. మోడీ మోసాలను నిలదీస్తే తనను టార్గెట్ చేసి దాడి చేయిస్తారా..? అని నిలదీశారు. కోడి గుడ్లు, టమాటాలతో దాడి చేస్తారా..? ఏఐసీసీ అధ్యక్షురాలి పనే ఇలా దాడికి తెగబడితే.. కాంగ్రెస్ నాయకులు పరిస్థితి ఏమిటి..? అని అడిగారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోపలకు వచ్చారంటే పోలీసులు సహకారం లేకుండా వస్తారా..? ఎవరైతే ఇప్పుడు దాడిలో ఉన్నారో అందరి పైనా హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయాలను ప్రశ్నిస్తే సహించలేరా.. మోసాలు బయట పెడితే దాడి చేస్తారా..? అంటూ ధ్వజమెత్తారు. ఈ ఘటనలపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. "10 ఏళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా చేశారు. టీడీపీ, వైసీపీలు మోడీకి బానిసలుగా పని చేశారు. 2015 లో మోడీ స్వయంగా వచ్చి శంకుస్థాపన చేశారు. హట్టహాసంగా శిలాఫలకం వేశారు. ఇప్పుడు అక్కడ చెట్లు, పుట్టలు తప్పా ఏమి లేవు. అక్కడ వెళ్ళి చూడటానికి మీరెందుకు బయపడుతున్నారు. వచ్చేటప్పుడు మోడీ మట్టి చేతులతో వచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నీళ్ళు తెచ్చారు. ఆ రోజు మోడీ చెప్పిన మాట.. ఊరికే రాలేదు అన్నాడు. లాంఛన ప్రాయంగా తెచ్చింది కాదు అన్నాడు. రాజధాని అమరావతికి వచ్చినట్లు అని చెప్పాడు. అమరావతి ప్రగతి కోసం భుజం భుజం కలిపి పని చేస్తాం అన్నాడు. ఆకాశం అన్నంత మాటలు చెప్పాడు. ఢిల్లీ తలదన్నే రాజధాని కడతాం అని హామీ ఇచ్చాడు. 10 ఏళ్లలో మోడీ ఇచ్చింది మట్టి మాత్రమే. తెచ్చిన మట్టి మా మొహం మీద కొట్టారు. 10 ఏళ్లలో కనీసం 10 సార్లు కూడా రాలేదు. కనీసం 10 సార్లు కూడా రివ్యూ చేయలేదు. అమరావతి కి 10 ఏళ్లలో కనీసం 10 రూపాయలు కూడా ఇవ్వలేదు. 10 ఏళ్లలో చేసిన మోసం చాలదని ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని వస్తున్నారు..?. రాజధాని భారం మీదే అని చెప్పారు. 10 ఏళ్లలో వెనక్కి తిరిగి చూస్తే ఒరిగింది ఏమి లేదు. 10 ఏళ్లలో మొదటి 5 ఏళ్లు రియల్ మాఫియా చేశాడు. రాజధానిపై గ్రాఫిక్స్ చూపించాడు. సింగపూర్, మలేషియా అన్నాడు. తీరా చూస్తే అక్కడ రెండు మూడు తాత్కాలిక భవనాలు తప్పా ఏమి లేదు అని వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు.

# గ్రూప్-1 అక్రమాలపై రంగంలోకి బండి సంజయ్

- **భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు, తప్పిదాలు జరిగాయని అభ్యర్థుల ఆందోళన**
- **జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రికి వినతుల వెల్లువ**
- **అభ్యర్థుల ఆందోళనను పరిగణలోకి తీసుకున్న బండి సంజయ్**
- **టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు స్వయంగా లేఖ రాసిన కేంద్ర మంత్రి**

**జర్నలిస్ట్ డైరీ తెలంగాణ (ఏప్రిల్ 30):**



గ్రూప్1 మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అక్రమాలు, అవినీతి ఆరోపణలతోపాటు తీవ్రమైన తప్పిదాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రంగంలోకి దిగారు. వేలాది మంది అభ్యర్థులు ఆయనను కలిసి గ్రూప్ 1 అక్రమాలపై వినతి పత్రాలు అందజేస్తుండటంతో పాటు ఆ నియామకాలను రద్దు చేయాలని, మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్న నేపథ్యంలో బండి సంజయ్ గ్రూప్ 1 పరీక్షా ఫలితాలపై టీజీపీఎస్సీ నుండి సమాచారం తెప్పించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, ఫలితాల విషయంలో అనేక అక్రమాలు, అవకతవకలు, తప్పిదాలు జరిగాయని, నిబంధనల ఉల్లంఘన జరిగిందని పేర్కొంటూ గ్రూప్ 1 అభ్యర్థులు పలుమార్లు తన దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో అభ్యర్థుల విజ్ఞప్తులను, ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టీజీఎస్పీఎస్సీ పైన ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. అందులో భాగంగా గ్రూప్ 1 పరీక్ష, ఫలితాలకు సంబంధించి ఈ కింది సమాచారాన్ని వారం రోజుల్లో పంపగలరని కోరుతూ పేజీల లేఖ రాశారు.

అందులో ప్రధానంగా మార్కుల ప్రకటన, నోటిఫికేషన్ ఉల్లంఘన, పరీక్షా పత్రాల మూల్యాంకనంలో జరిగిన పొరపాట్లతోపాటు ఉర్దూ మీడియంలో రాసిన అభ్యర్థులకు టాప్ ర్యాంకులు రావడాన్ని ఆ లేఖలో ప్రస్తావించారు. వీటికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లో పంపాలని ఛైర్మన్ ను కోరారు. మరోవైపు హైకోర్టులో గ్రూప్ 1 కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో... టీజీపీఎస్సీ నుండి వచ్చిన సమాచారం ఆధారంగా అవసరమైతే తాను సైతం కేసులో ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు. అంతిమంగా గ్రూప్ 1 అభ్యర్థుల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని భావిస్తున్న బండి సంజయ్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో అవినీతి, అక్రమాలు, తప్పిదాలకు తావులేకుండా మెరిట్ ప్రాతిపదికగా ఉద్యోగ నియామకాలు జరిగేలా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమయ్యారు.

# గ్రాండ్ గా గ్రౌండ్ ప్లానింగ్...

- **అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరగడం ఖాయం**

**జర్నలిస్ట్ డైరీ విజయవాడ (ఏప్రిల్ 30)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పనిచేసినా చాలా పకడ్బందీగా చేస్తారు. ఆయన డ్రీమ్ ప్రాజెక్టును లాంచ్ చేయడానికి ఎప్పుడైనా గ్రాండ్ గానే ప్లాన్ చేస్తారు. దానివల్ల ప్రచారంతో పాటు హైప్ క్రియేట్ అవుతుందని, దాని వల్ల రాష్ట్రానికి ఎంతో ఉపయోగముంటుందని చంద్రబాబు భావిస్తారు. ఇప్పటి వరకూ పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనూ ప్రతి పనికీ రాజకీయాన్ని జోడించి తనకు కీర్తి ప్రతిష్టల స్థాయిని మరింత పెంచేలా చంద్రబాబు డిజైన్ చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇప్పటికీ హైదరాబాద్ ఐటీ రంగంలో అభివృద్ధి చెందిందని అన్నా, నేటికీ హైదరాబాద్ అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జించి పెట్టే ప్రాంతంగా తీర్చిదిద్దింది ఎవరన్నా ప్రత్యర్థులు సయితం చంద్రబాబు వైపు వేళ్లు చూపించాల్సిందే.సంపద పెరుగుతుందని... అదే చంద్రబాబు నాయుడు కోరుకునేది. కావాల్సింది. అందుకే తాజాగా అమరావతి రాజధాని పునర్మిరాణ పనుల ప్రారంభం పేరిట చంద్రబాబు చేస్తున్న హడావిడి వెనక కూడా అంతే బలీయమైన ఆకాంక్ష ఉందంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని పనులకు శంకుస్థాపనలు చేసి వెళ్లిన తర్వాత ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ధరలు మరింత పెరుగుతాయని ఆయనకు తెలుసు. నిర్మాణ పనులు ప్రారంభమయిన తర్వాత ఇక్కడ ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు వచ్చి రియల్ వ్యాపారం ఊపందుకుని పరోక్షంగా ప్రభుత్వానికి కూడా సంపద చేకూరుతుందని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో అనేక సంస్థలు కూడా అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయని చంద్రబాబు ఆశిస్తున్నారు. . అమరావతి పునర్నిర్మాణం పేరుతో ఖర్చు పెట్టే ప్రతి పైసా రాష్ట్రానికి అంతే వేగంగా తిరిగి వస్తాయని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకోసమే కొంత ఆర్భాటమైనా తాను అనుకున్నది చేసి తీరాలన్న పట్టుదలతో చంద్రబాబు ఉన్నారు. ఒకటి కాదు..రెండు కాదు.. లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అదనంగా సంపదను సమకూర్చుకోవాలంటే ఆ మాత్రం రిస్క్ తీసుకోక తప్పదు. వాస్తవానికి అయితే మరో ఏ ముఖ్యమంత్రి అయినా రాజధాని పునర్నిర్మాణ పనులు పేరిట ఇంత పెద్ద స్థాయిలో సభను ఏర్పాటుచేయరు. కానీ చంద్రబాబు ఆలోచన మాత్రం వేరుగా ఉంటుంది. అమరావతి కల సాకారమయితే తన పేరు చిరస్థాయిగా మిగిలిపోతుందన్న భావనతో ఆయన ఒక్కొక్క అడుగూ ముందుకు వేస్తున్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ రావడంతో కొంత హైప్ రావడమే కాకుండా ఈ కార్యక్రమంతో చంద్రబాబుకు తన ఇమేజ్ కూడా మరింత పెరుగుతుందని తెలుసు. ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమాన్ని కలగలుపుతూ తీసుకెళ్లేది చంద్రబాబు మాత్రమేనని ఇప్పటికే ప్రజలు నమ్ముతారు. ఆ నమ్మకం చెక్కు చెదరకుండా ఉండేందుకే చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణ పనుల కు శంకుస్థాపన కార్యక్రమానికి భారీగా ప్లాన్ చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. మరొక వైపు దేశంలోనే అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరగడం ఖాయమని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఆలోచనలు గ్రౌండ్ అయితే మాత్రం గ్రాండ్ సక్సెస్ అయినట్లేనని అనుకోవాల్సి ఉంటుంది.





## అక్షయ తృతీయ రూ.16,000 కోట్లు వ్యాపారం జరిగే అవకాశం

**జర్నలిస్ట్ డైరీ జాతీయం (ఏప్రిల్ 30)**

అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. గతేడాది అక్షయ తృతీయ రోజున 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.73,500 ఉండగా.. ప్రస్తుతం రూ.1 లక్ష సమీపంలో ఉంది. వెండి కిలో ధర కూడా రూ.86,000 నుంచి ప్రస్తుతం రూ.99, 800కు పెరిగింది. 'సాధారణంగా అక్షయ తృతీయ రోజున బంగారం, వెండి అమ్మకాలు పెరుగుతాయి. అయితే ధరలు బాగా పెరగడం వల్ల ఈఏడాది వినియోగదారు గిరాకీపై ప్రభావం పడొచ్చ'ని ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ ఫెడరేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు. ఈ అక్షయ తృతీయ రోజున దాదాపు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4000 కోట్ల విలువైన 40 టన్నుల వెండి అమ్మకాలు నమోదుకావచ్చని ఆయన అంచనా వేశారు. మొత్తంగా రూ.16,000 కోట్ల మేర వ్యాపారం జరగొచ్చని తెలిపారు. పసిడి, వెండి అధిక ధరల కారణంగా వినియోగదారు కొనుగోలు సెంటిమెంట్ నెమ్మదించొచ్చని తెలిపారు.




## ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుక

- **పాల్గొన్న పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీ**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30 (జర్నలిస్ట్ డైరీ) :**

శ్రీ మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవేశ్వర చిత్రపటానికి నివాళులు అర్పించి, 200 మంది మహిళలకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. మహాత్మ శ్రీ బస్వేశ్వర 892 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. హోప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా బస్వేశ్వరుడి జయంతి వేడుకలు నిర్వహించుకోవడం గొప్ప విషయమని, బసవేశ్వరుడి జయంతి సందర్భంగా పేద మహిళలకు చీరలను అందచేయడం చాలా గొప్ప విషయమని కొండా విజయ్ సామాజిక సేవలను కొనియాడారు. విద్య, సమాజం, సమానత్వం గురించి పోరాటం చేసిన మహనీయుడు, సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుని జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బసవన్న జీవితంను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవాలని, యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం ఆయన జీవితం అని, బసవన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్ శర్మ , నరేందర్ బల్లా, పుట్టా వినయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం



- **ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 30) :**

ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతగా ఉండాలంటే వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని, వ్యాయామంతో ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరు గ్రామంలో నూతనంగా వడ్డే యాదగిరి ఏర్పాటు చేసిన ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై ఎ1 టూస్టార్ ఫిట్నెస్ క్లబ్ ను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ పిఏసీఎస్ చైర్మన్ విట్టల్, మాజీ సర్పంచ్ లు గోవింద్ అశోక్, జెట్ట కుమార్, సత్తయ్య,మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, నాయకులు మెండెకృష్ణ, బండ మల్లేష్, సములయ్య, కొమ్ము వెంకటయ్య, భూపాల్, శ్రీశైలం, శ్రీను, రమేష్ గౌడ్ శివ చారి, సుధీర్ పాల్గొన్నారు.




## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సర్కార్

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్(ఏప్రిల్ 30):**

హైదరాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పేర్లు మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. పోలీస్ స్టేషన్ల హద్దుల్లో సమస్యలు ఎదురవడం.. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లపై గందరగోళాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక పంపగా.. దానికి నేడు ఆమోదముద్ర వేసినట్టు హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. అలాగే ప్రఖ్యాత ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని కొన్ని పోలీస్ స్టేషన్లకు, డివిజన్లకు పేర్లు మార్చినట్టు ఆయన తెలిపారు. హుమాయన్ నగర్ పీఎస్ ను మెహిదీపట్నం పీఎస్ గా, సెక్రెటేరియట్ పీఎస్ ను లేక్ పోలీస్ స్టేషన్ గా, షాహీనాయత్ గంజ్ పీఎస్ ను గోషామహల్ పీఎస్ గా మార్చినట్టు తెలియజేశారు. ఇక 72వా లా అండ్ ఆర్డర్ పీఎస్ గా టౌలీచౌకీ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఇక హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ ప్రక్షాళన చేపట్టారు సీవీ ఆనంద్. ఈ కమిషనరేట్ పరిధిలో ఏకంగా 146 మంది సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## అభయ ఆంజనేయ స్వామి పూజల్లో పాల్గొన్న గాంధీ

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 30) :**


హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్ 2 లో గల శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయం పుష్కర (బ్రహ్మోత్సవ) వార్షికోత్సవం కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధాత్రి నాథ్ గౌడ్, జయసూర్య, మల్లికార్జున్ సత్యనారాయణ, కిషోర్, కొండల్ రావు, బాలాజీ, కిరణ్, సుధాకర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.




## అసభ్యంగా ప్రవర్తించిన 8 మంది మహిళల బైండోవర్

**జర్నలిస్ట్ డైరీ, ఎల్బీనగర్ (ఏప్రిల్ 30) :**

ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు మీద నిలబడి వచ్చే పోయే వారితో అశ్లీల మాటలతో, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఎనిమిది మంది మహిళలను మండల ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశామని ఎల్బీనగర్ సీఐ వినోద్ కుమార్ తెలిపారు.




## అనంతపురంలో 'అమ్మ రాజీనామా' కథ.. '

- **పాపకు ఏమీ కాని ఓ తల్లి' లేఖ**

**జర్నలిస్ట్ డైరీ విజయవాడ (ఏప్రిల్ 30)**

అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి. అనంతపురంలోని విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కరాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అలాగే అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

# టార్గెట్ గొట్టిపాటి..



**జర్నలిస్ట్ డైరీ విజయవాడ (ఏప్రిల్ 30)**

వైయస్సార్ కాంగ్రెస్ అధినేత ప్రకాశం జిల్లాపై దృష్టి పెట్టారు. ప్రధానంగా అద్దంకి నియోజకవర్గం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అక్కడ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు. సమర్థుడైన నాయకుడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తేవాలని చూస్తున్నారు. 2029 ఎన్నికల్లో గొట్టిపాటి రవికుమార్ ను ఓడించే నేతను తేవాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్. ఈ క్రమంలో సీనియర్ నేత కరణం బలరామకృష్ణమూర్తి సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఎలాగైనా 2029లో అసెంబ్లీలో గొట్టిపాటి రవికుమార్ అడుగుపెట్టకూడదు అన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్.అద్దంకి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కరణం బలరాం. ఆ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర చాటుకుంటూ వచ్చారు. కానీ గొట్టిపాటి రవికుమార్ కు బ్రేక్ వేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రవికుమార్ వరుసగా ఐదు సార్లు గెలుస్తూ వచ్చారు. అద్దంకిలో అయితే నాలుగు సార్లు వరుస విజయంతో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అక్కడ రాజకీయాలను శాసిస్తున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యగా మారిపోయారు. అందుకే రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.2004లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు గొట్టిపాటి రవికుమార్ తొలిసారిగా మార్టూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009 పునర్విభజనతో మార్టూరు అద్దంకిగా మారింది. దీంతో గొట్టిపాటి రవికుమార్ అద్దంకికి మారాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కరణం బలరాం పై పోటీ చేసి గెలిచారు రవికుమార్. 2014 ఎన్నికల నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు రవి కుమార్. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తర్వాత తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మూడోసారి అద్దంకి నుంచి పోటీ చేసి గెలిచారు. ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. మంత్రిగా ఎన్నికయ్యారు.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హనీమిరెడ్డినిబరిలో దించారు జగన్మోహన్ రెడ్డి. ఈయన వైవి సుబ్బారెడ్డికి సన్నిహితుడు. అయితే ఓటమి తర్వాత హనీమిరెడ్డి నియోజకవర్గంలో కనిపించడం లేదు. దీంతో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే నాయకుడు లేకుండా పోయారు. అందుకే ఇప్పుడు సమర్థవంతుడైన నేత కోసం జగన్మోహన్ రెడ్డి అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలోనే కరణం బలరామకృష్ణకు కబురు చేశారు. అద్దంకి నియోజకవర్గ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మొన్నటి ఎన్నికల్లో చీరాల నుంచి కరణం బలరాం కుమారుడు వెంకటేష్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే కరణం బలరాం టిడిపిలోకి వెళ్ళిపోతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జగన్మోహన్ రెడ్డి పిలిచి బలరాం తో మాట్లాడినట్లు తెలుస్తోంది. త్వరలో అద్దంకి బాధ్యతలు బలరామకృష్ణకు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.



# మహేష్ బాబు నయా లుక్ వైరల్

సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరు. ఆయన గ్లామర్‌కి ఎవరైన ఫిదా కావల్సిందే. కృష్ణ నటవారసుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మహేష్ తనదైన నటనతో స్టార్ హీరోగా ఎదిగాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు తన 29వ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇండియన్ సినిమా చరిత్రలోనే రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత భారీ చిత్రంగా రూపొందిస్తున్నారు. ఏకంగా 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ మూవీతని ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాజమౌళి అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే రాజమౌళి సినిమాలో హీరో లుక్ గత సినిమాల కన్నా భిన్నంగా ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు మహేష్ బాబు లుక్ ఎలా ఉంటుందనే చర్చ గత కొన్ని రోజులుగా నడుస్తుంది. ఈ క్రమంలో మహేష్ బాబు లేటెస్ట్ లుక్ లీక్ అయింది. ఇందులో హెయిర్, గడ్డం పొడవుగా కనిపిస్తున్నాయి. అసలు అక్కడ ఉన్నది మహేష్ బాబా, ఇంకెవరా అని ఒక్కసారి ఆలోచనలో పడ్డారు సూపర్ స్టార్ ఫ్యాన్స్ . ఎంతో హ్యాండ్సమ్ గా కనిపించే మహేష్ ఈ లుక్ లో బీస్ట్ లాగా ఉన్నాడని, గుర్తు పట్టకుండా మారాడని కొందరు కామెంట్ చేస్తున్నారు. కొందరు ఫ్యాన్స్ అయితే మహేష్ లుక్ చూసి సింహాన్ని దగ్గర నుంచి చూస్తున్నట్లు ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైన కూడా మహేష్ లుక్ సోషల్ మీడియాలో వైల్డ్ ఫైర్ లాగా వ్యాపించింది.

# మధ్య రాత్రి నా రూంలోకి వచ్చే ప్రయత్నం చేశాడు

నాగిని పాత్రలో నటించి క్రేజ్ తెచ్చుకున్న బ్యూటీ మౌనీ రాయ్. తొలుత టీవీ సీరియల్స్ చేసినప్పటికీ.. ప్రస్తుతం సినిమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈమె చేసిన లేటెస్ట్ మూవీ 'భూత్ని'. ఈ సినిమా మే 1న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ చిత్ర ప్రమోషన్లలో బిజీగా ఉన్న మౌనీ.. తనకెదురైన భయంకరమైన అనుభవాన్ని బయటపెట్టింది. '' సరిగా గుర్తులేదు, ఓసారి ఒక ఊరికి వెళ్లాం. ఎవరో వ్యక్తి నా హోటల్ రూం తాళం దొంగింలించాడు. అర్ధరాత్రి తాళం ఉపయోగించి నా రూంలోకి రావాలని తెగ ప్రయత్నించాడు. అదే టైంలో నా మేనేజర్ తో కలిసి నేను గదిలోనే ఉన్నాను. తొలుత షాకయ్యాం గానీ తర్వాత గట్టిగా అరిచాం. ఈ సంఘటన గురించి హోటల్ రిసెప్షనిస్ట్‌ని అడిగితే.. హౌస్ కీపింగ్ వాళ్లు అయ్యింటారని సమాధానమిచ్చారు. అర్ధరాత్రి 12:30 గంటలకు హౌస్ కీపింగ్ ఏంటి? అని గట్టిగా అడిగా. అదే చాలా భయంకరమైన అనుభవం'' అని మౌనీ రాయ్ చెప్పకొచ్చింది.





### అభిమానికి క్షమాపణలు చెప్పిన

# ప్రీతి జింటా

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా ఓ అభిమానికి క్షమాపణలు చెప్పారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ప్రీతి ఎక్స్‌లో అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే ఓ అభిమాని 'మీరు బీజేపీలో చేరుతున్నారా?' అని అడగ్గా.. దానికి ప్రీతి కాస్త కఠినంగా సమాధానమిచ్చారు. దీంతో నెట్టింట ఆమె తీరుపై విమర్శలు వచ్చాయి. 'కొన్ని రోజుల క్రితం మీరు చేసిన పోస్ట్ చూస్తుంటే భవిష్యత్తులో బీజేపీలో చేరతారేమో అనిపిస్తుంది. రాజకీయాల్లోకి వస్తారా?' అని అభిమాని అడగ్గా.. దానికి ప్రీతి సమాధానమిస్తూ.. ''సోషల్ మీడియాతో వచ్చే ఇబ్బంది ఇదే. ప్రతిఒక్కరూ మనల్ని జడ్జ్ చేస్తారు. నేను గతంలో చెప్పినట్లు దేవాలయాలకు, కుంభమేళాలకు వెళ్తే దాని అర్థం బీజేపీలో చేరతానని కాదు. విదేశాల్లో ఉన్న సమయంలో దేశం విలువ నాకు తెలిసింది. అందరి కంటే నేను ఇప్పుడు భారత్‌ను, భారతీయ సంస్కృతిని ఎక్కువగా గౌరవిస్తున్నాను'' అని అన్నారు. ఈ చిన్న ప్రశ్నకు ఇంత కఠినంగా జవాబివ్వాలా అని కొందరు విమర్శించారు. దీంతో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు.



# పంజాబ్ ఆరో విజయం.. ప్లే ఆఫ్స్ రేసు నుంచి చెన్నై ఔట్

చెన్నై: ఐపీఎల్ (IPL) 18లో చెన్నై సూపర్ కింగ్స్ (Chennai Super Kings)కు మరో హ్యాట్రిక్ ఓటమి. చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సీఎస్కేపై పంజాబ్ కింగ్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌట్ అయింది. సామ్ కరన్ (88; 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరిశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ (Punjab Kings) 19.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శ్రేయస్ అయ్యర్ (72; 41 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (54; 36 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధశతకాలతో వీర విహారం చేశారు. ప్రియాంశ్ ఆర్య (23), శశాంక్ సింగ్ (23) పరుగులు చేశారు. చెన్నై బౌలర్లలో పతిరన 2, ఖలీల్ అహ్మద్ 2, నూర్ అహ్మద్, జడేజా తలో వికెట్ పడగొట్టారు.

10 మ్యాచ్‌ల్లో ఎనిమిదో ఓటమి చవిచూసిన చెన్నై అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. చెపాక్‌లో సీఎస్కేకు వరుసగా ఇది ఐదో ఓటమి. ఐపీఎల్ చరిత్రలో ధోనీ సేన సొంతమైదానంలో వరుసగా ఇన్ని మ్యాచ్‌ల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. ఇక ఈ సీజన్‌లో పంజాబ్‌కు ఇది ఆరో విజయం (10 మ్యాచ్‌ల్లో). ఈ గెలుపుతో పంజాబ్ (13) పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.

చెన్నై బ్యాటర్లలో సామ్‌కరన్ హాఫ్ సెంచరీ చేయగా.. డెవాల్డ్ బ్రెవిస్ (32; 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. షేక్ రషీద్ (11), ఆయుష్ మాత్రే (7), రవీంద్ర జడేజా (17) ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో చెన్నై 48 పరుగులకు 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సామ్‌కరన్, బ్రెవిస్ సీఎస్కేను ఆదుకున్నారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యాన్ని (50 బంతుల్లో) నెలకొల్పింది. బ్రెవిస్‌ను ఒమర్జాయ్ ఔట్ చేశాడు. యాన్సెన్ బౌలింగ్‌లో సామ్ కరన్ ఐదో వికెట్‌గా వెనుదిరిగాడు. చాహల్ 19 ఓవర్‌లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. రెండో బంతికి ధోనీ (11) ఔట్ చేశాడు. మూడో బంతికి రెండు పరుగులు రాగా.. తర్వాత దీపక్ హుడా (2), అన్షుల్ కాంబోజ్ (0), నూర్ అహ్మద్ (0) వరుస బంతుల్లో పెవిలియన్‌కు పంపించాడు. దీంతో చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. ఈ క్రమంలోనే మైదానంలో తనదైన శైలిలో సంబరాలు చేసుకున్నాడు. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో

### సంజు శాంసన్‌కు ఏమైంది?

# ఇదే 'ఆఖరి' సీజనా?

సంజు శాంసన్.. ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ టీమ్ ఇండియాలో ఇప్పటిదాకా సుస్థిర స్థానం సంపాదించలేకపోయిన వికెట్ కీపర్ బ్యాటర్ సంజు. భారత జట్టులో అతడికి సరిపడా అవకాశాలివ్వలేదనే చర్చ ఎప్పుడూ ఉండేదే. ఐతే ఐపీఎల్ (IPL)లో సంజు (Sanju Samson) ప్రతిసారీ మెరుపులు మెరిపిస్తుంటాడు. కానీ ఈ సీజన్‌లో అతడి మెరుపులు కరవయ్యాయి. సంజు మ్యాచ్ ఆడడమే గగనంగా మారింది. ఓవైపు గాయాలతో సతమతం అవుతూ.. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (Rajasthan Royals)లో ఇమడలేక అతను ఆ జట్టు నుంచి దూరం జరగడానికి ప్రయత్నిస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది.

సోమవారం గుజరాత్‌తో మ్యాచ్ సందర్భంగా రాజస్థాన్ రాయల్స్ డగౌట్‌లో సంబరాలు మామూలుగా లేవు. వరుసగా అయిదు ఓటముల తర్వాత ఆ జట్టుకు ఓ విజయం అందించిన మ్యాచ్ ఇది. 14 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో సంచలన బ్యాటింగ్‌తో.. 35 బంతుల్లోనే శతకం సాధించాడు. అతడి శతకం పూర్తయినపుడు స్టేడియంలోని ప్రేక్షకులంతా స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ఈ సీజన్ ముంగిట ఏదో మ్యాచ్ ఆడుతూ గాయపడి వీల్ ఛైర్‌కు పరిమితమైన రాహుల్ ద్రవిడ్ సైతం.. ఉత్సాహంలో లేచి నిలబడి వైభవ్‌ను అభినందించాడు. కానీ ఆ సమయంలో సంజు శాంసన్‌లో పెద్దగా స్పందనా లేదు. కూర్చుని మొక్కుబడిగా చప్పట్లు చరుస్తూ కనిపించాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. జట్టంతా అంత సంతోషంలో ఉంటే.. తనకేం సంబంధం లేదన్నట్లు సంజు ఇలా అన్యమనస్కంగా కనిపించడం ఆశ్చర్యానికి గురి చేసింది. సంజు ఈ సీజన్లో ఇలా వింతగా ప్రవర్తించడం తొలిసారేమీ కాదు. దిల్లీ క్యాపిటల్స్‌తో సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో సంజు ప్రవర్తన మరింత ఆశ్చర్యపరిచింది. సూపర్ ఓవర్ మొదలవుతుండగా.. రాజస్థాన్ ఆటగాళ్లంతా గుమిగూడి కోచ్ రాహుల్ ద్రవిడ్ చెబుతున్న మాటలు వింటూ కనిపించారు. అది సూపర్ ఓవర్ ప్లానింగ్‌లో భాగం కావచ్చు. ఐతే జట్టంతా అక్కడ ఉంటే.. సంజు మాత్రం విడిగా నడుస్తూ కనిపించాడు. జట్టు సహచరుల్లో ఒకరు గ్రూప్‌లోకి రమ్మని పిలుస్తున్నా.. వద్దు అన్నట్లు సైగ చేసి దూరంగానే ఉండిపోయాడు సంజు. దీంతో కోచ్ ద్రవిడ్‌తో, మేనేజ్‌మెంట్‌తో సంజుకు విభేదాలు నెలకొన్నట్లు అప్పుడు గట్టి ప్రచారమే జరిగింది. గుజరాత్‌తో మ్యాచ్‌లో సంజు ప్రవర్తనతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది?



Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: GATTIMI SATISH KUMAR, RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465